# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






కాకినాడ | సంపుటి:01 | సంచిక:66 | బుధవారం | మార్చి 19, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# కొప్పులకు పెట్టారు నిప్పు...కానరాకపోయే ఆ కోట వైపు..



-కానీ కూతలు కూసుకుంటూ కడుపు నింపుకుంటూ...
-కుట్రలకు నిలయం ఆ కోట గదిని మార్చుకుని..
-గదిలో అంతా గలీజు పనులే చేసుకుంటూ..
-గ్లాసు మందు కోసం గబ్బు మాటలు మాట్లాడుకుంటూ..

-పాద రక్షకులకు పని చెప్పిన చీఫ్ కి సిగ్గులేకపోయే..
-పేరుకు పెద్ద హోదా అన్ని పనికి మాలిన పనులే..
-ఏ పూట కాపూట పుకార్లు సృష్టిస్తూ..
-తల్లి పుట్టుకను కూడా సంకిస్తూ..

-వీరి ముష్టి బ్రతుకులు బైటికి వస్తుంటే..
-ముసుగేసి కొట్టాలని ముష్టి కూతలు కూసినా...
-జగడాలు పెట్టి జారుకోవడం ..మళ్లీ జాలీ చూపడం
-నీతి మాలిన మాటలు.. నిస్సిగ్గుగా

నయవంచన చేయడం
-కోట గదుల్లో కానరాని కుట్రలెన్నో...
-ఆ కోట కూలేదేన్నడో...
ఈ కుట్రలు ఆగేదెన్నడో ..
-ఓ కాలమా ఏమిటే
ఈ పాడు కాలం..."

నమ్మకు నమ్మకు ఈ రేయిని
కమ్ముకు వచ్చిన ఈ మాయని
కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి
నీ కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి
కలలే వలగా విసిరే చీకట్లను
నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని
వెన్నెలలోని మసకలలోనే మసలును లోకం అనుకోకు
రవి కిరణం కనపడితే తెలియును తేడాలన్నీ
నమ్మకు నమ్మకు అరె నమ్మకు నమ్మకు
నువ్వు నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని
ఆకాశం తాకే ఏ మేడకైనా ఆధారం లేదా ఈ నేలలో
ఆకాశం తాకే ఏ మేడకైనా ఆధారం లేదా ఈ నేలలో
పుడమిని చూడని కన్ను నడపదు ముందుకు నిన్ను
నిరసన చూపకు నువ్వు ఏనాటికి
పక్కవారి గుండెల నిండా చిక్కనైన వేదన నిండ
పక్కవారి గుండెల నిండా చిక్కనైన వేదన నిండ
ఏ హాయి రాదోయి నీ వైపు మరువకు అది
నమ్మకు నమ్మకు అరె నమ్మకు నమ్మకు
ఆహా నువ్వు నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని
శీతాకాలంలో ఏ కోయిలైనా
రాగం తీసేనా ఏకాకిలాశీతాకాలంలో ఏ కోయిలై
నారాగం తీసేనా ఏకాకిలా
మురిసే పువ్వులు లేక విరిసే నవ్వులు లేక
ఎవరికి చెందని గానం సాగించునా
పదుగురి సౌఖ్యం పండే దినమే పండుగ కాదా
పదుగురి సౌఖ్యం పండే దినమే పండుగ కాదా
ఆనాడు వాసంత గీతాలు పలుకును కదా
మ గసమ దమద నిదని మమమగస మమమదమ
దదదనిద
నినిని సగసనిసని దనిదమదమ నిసనిసనిదనిదమ
సగ నమ్మకు నమ్మకు అరె నమ్మకు నమ్మకు
ఆహా నువ్వు నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని
కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి
నీ కన్నులు మూసి మత్తులోన మెత్తగ తోసి
కలలే వలగా విసిరే చీకట్లను
నమ్మకు నమ్మకు ఈ రేయిని
అరె కమ్ముకు వచ్చిన ఈ మాయని"

మిగతా 2లో

# అసెంబ్లి ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్లు

## ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీ ప్రాంగణంలో 2 అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌లు పాల్గొన్నారు.అరకు ప్రాంతం నుంచి సేంద్రీయ విధానంలో ఉత్పత్తి చేసిన ఈ కాఫీ ప్రత్యేకమైన రుచిని కలిగి ఉందని స్పీకర్ స్పష్టం చేశారు. అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఇలాంటి ఉత్పత్తులను ప్రభుత్వ పరంగా మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అరకు కాఫీని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో అరకు కాఫీ స్టాల్ ను ఛైర్మన్ మోషన్ రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య సరదా క్షణాలు



చోటుచేసుకున్నాయి. చంద్రబాబు స్వయంగా కాఫీ కప్ అందించగా... పవన్ చిరునవ్వుతో స్వీకరించారు. చంద్రబాబు తదితరులు ఈ స్టాల్ లో ఉంచిన పలు అరకు కాఫీ ఉత్పత్తులను కూడా ఆసక్తిగా పరిశీలించారు.

మిగతా 2లో

# అక్రమ బిల్డింగ్ కు ఆరు లక్షలా...?



-ప్లానింగ్ సెక్రటరీ దిలీప్ డీల్ బాగానే చేశాడా..!
-భార్గవ్ బాగానే బేరం కుదిర్చాడా...
-సిటీ ప్లానర్ చిత్రాలు నిజమేనా ..
-టిపిఓ కు ఈ తప్పులు కనిపించకుండా పచ్చ కాగితాలు అడ్డుపడ్డాయా..
-నిర్మాణ దారుడు మార్వాడీ సేట్ తో సంచి నింపుకున్నారా..
-53 డివిజన్ చేపల మార్కెట్ లో అవినీతి చేపలు అల్లాడి స్తున్నాయా ..
-ఇక ఆ బిల్డింగ్ సక్రమం అయ్యినట్లే నా..
-ఆహా ఈ అవినీతి చేపల కథ అంతు పట్టడం లేదే...
-ఏమిటా అవినీతి కథ...ఆరు ఆరులక్షల్లో అక్కడ జరిగిందేమిటీ...?

సమగ్ర కథనం మీ ప్రజాభూమి పత్రిక

# భారత్ శక్తిని ప్రపంచం మొత్తం చూసింది..

## కుంభమేళా విజయంపై ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: మహా కుంభమేళా విజయం భిన్నత్వంలో ఏకత్వానికి ఓ నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. ఈ క్రతువు దేశ ప్రజల ఐక్యతను, భారత్ గొప్పతనాన్ని యావత్ ప్రపంచానికి చాటిందని ఆయన అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఎర్రకోట నుంచి సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ ప్రాముఖ్యతను ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. యావత్ ప్రపంచం భారత్ శక్తి సామర్థ్యాలను మహాకుంభమేళా రూపంలో చూసిందన్నారు. భారత్ శక్తి సామర్థ్యంపై ప్రశ్నలు లేవనెత్తేవారికి మహాకుంభమేళా గట్టి సమాధానం ఇచ్చిందని ప్రధాని మోదీ తెలిపారు.

'గతేడాది జరిగిన రామమందిరం ప్రాణప్రతిష్ట వేడుక వేళ దేశం వచ్చే వెయ్యి సంవత్సరాలకు ఏ విధంగా సిద్ధమవుతుందో చూశాం. సరిగ్గా ఏడాది తర్వాత జరిగిన మహాకుంభమేళా మనందరి ఈ సంకల్పాన్ని మరింత బలోపేతం చేసింది. ప్రజల సామూహిక చేతనను, దేశ సామర్థ్యాన్ని చాటింది. మానవ జీవితంలో కూడా ఇలాంటి అనేక క్రతువులు వస్తాయి. అవి వేలాది సంవత్సరాలతోపాటు రాబోయే తరాలకు ఉదాహరణగా నిలుస్తాయి. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళాను కూడా ఆ విధంగానే భావిస్తాను. ఇందులో జాగృతమవుతున్న దేశం కనిపిస్తుంది. మనం నెలన్నర రోజులపాటు దేశంలో మహా కుంభ్ ఉత్సాహం చూశాం.

మిగతా 2లో

## అంతరిక్షం నుండి తిరిగివస్తున్న సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ

-అంతరిక్షంలో తొమ్మిది నెలలు గడిపిన సునీతా విలియమ్స్
-ఎట్టకేలకు భూమికి తిరిగివస్తున్న వైనం
-భారత ప్రజల హృదయాలలో సునీతా విలియమ్స్ స్థానం -ప్రత్యేకమన్న మోదీ
ఆమె ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు లేఖలో వెల్లడి

2



## సిటిజన్స్ సర్వీసెస్‌కు గేమ్‌ఛేంజర్‌గా 'మన మిత్ర' : మంత్రి లోకేశ్

2

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం



ప్రజాభూమి

## ఎమ్మెల్యేల గ్రూప్ ఫొటోలను పంచుకున్న డిప్యూటీ స్పీకర్ రఘురామ



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
అసెంబ్లీలోఎమ్మెల్యేలందరూ గ్రూప్ ఫొటో దిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ ఫొటోల్లో ఉన్నారు. ఈ ఫొటో షూట్ పై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. అసెంబ్లీ ఆవరణలో ఈరోజు ఎమ్మెల్యేలు అందరూ గ్రూప్ ఫొటో తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఇది ప్రజాస్వామ్య ప్రయాణానికి గుర్తుగా, రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభివర్ణించారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ప్రత్యేక ఫొటో సెషన్ లో పాల్గొన్నారని రఘురామకృష్ణరాజు వివరించారు. ఈ ఫొటోలో ప్రతిబింబించిన ఐక్యత, బాధ్యత, ప్రజలకు అందించే సేవల పట్ల నిబద్ధత మన ప్రజాస్వామ్య వ్యవస్థ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యేల గ్రూప్ ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

మొదటిపేజీ తరువాయి

# కొప్పులకు పెట్టారు నిప్పు.. కానరాకపోయే ఆ కోట వైపు..

అని ఎంత చక్కగా వర్ణన చేసారో ఆనాటి మహనీయులు.

రుద్రవీణ సినిమా ద్వారా సమాజ హితం కోసం మనుషుల జీవితాలను చిన్నాభిన్నం చేసే మనస్తత్వం గురించి కవి వర్ణన అమోఘం గా ఉంది.కానీ నేడు అదే ప్రపంచంలో జరుగుతున్న అనేక సంఘటనలు చూస్తే ఆవేదనతో అల్లాడి పోతుంది ఆడ దాని హృదయం. అంతటి దూరావస్థకు దారీతీస్తున్న దరిద్రపు లోకంలో ఇంకా ఆడదాని అమ్మతనాన్ని అమ్మకానికి పెడుతున్న అష్టదరిద్రులు ఉన్నారని అనుకుంటేనే ఆ అప్రాచ్యపులపై అసహ్యం పుట్టుకొస్తుంది. ఈ కథ ఎక్కడ జరుగుతుందో అనుకుంటున్నారా అయితే ఆ కథలోకి వెళ్లాల్సిందే...అనగనగా ఒక ఊరు ఉంది.ఆ ఊరు కలలకు పెట్టింది పేరు.ఆ కళల కోసం ఒక కోట దాతల సహకారంతో నిర్మాణం చేపట్టారు. దాదాపు వంద సంవత్సరాల కావస్తోంది.ఈ కోటల్ ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు జరిగేవి.ఇలా జరుగుతూ ఉన్న నేపథ్యంలో ఆ రంగానికి ఏమాత్రం సంబంధం లేని నడిమంత్రపు సిరిలాగా ఏదో కొంత పరిజ్ఞానం ఉండుట చేత అక్కడ మెల్లగా కోటలో పాగా వేశారు.ఇంకేముంది పాగా వేయడం వారిని కాదని, వారికి కిక్కు ఎక్కించక పోయిన ,వారి ఫోటోలు వేయక పోయిన తిక్కెక్కి తంటాలు పెట్టి తన్నుకు చచ్చేలా చేస్తారు. ఇలా జరుగుతున్న ఉన్న కాలం లో వీరికి ఓ చీఫ్ పరిచయం అవ్వడం ఆ చీఫ్ చిల్లర పనుల కోసం చీఫ్ గా ప్రవర్తన ఉన్న పైన పాటలో చెప్పుకున్న విదంగా మత్తెక్కి మాయలో కన్నులు ముసుకుపోయి మత్తులో మునిగిపోయి తాము కన్న కళలను చీకట్లో వలగా విసిరి వేస్తారు. ఆ వలలో పడితే వారి చిత్రాలు ఉంటాయి .ఆ చిత్రాలు చూపిస్తూ తమ లోకం లోనే ఉంది అసలు అని అనుకొంటూ అమ్మ జన్మ స్థానాన్ని కూడా అడ్డగోలుగా అల్లరిపాలు చేసేలా ఆకోట గదిలో అవహేళన చేస్తూ ఆనందం పొందుతూ ఉదయిస్తే ఏమి తేడాలు వస్తాయని తెలియక కళ్ళకు కమ్మిన చీకట్లను ఛాలెంజింగ్ గా ముందుకు తీసుకు పోతు జీవిస్తూ ఉన్నారు. ఇలా జీవిస్తున్న తరుణంలో ఒక ఇక్కడ ఉన్న ఓ కామందుడికి ఇంకొక కామాందుడు తోడై తోడేళ్ళు లాగా ఆడ తల్లుల తాళి బోట్లని తెంపే కుట్రకు తెరలేపారు.ఈ ఇద్దరి పోటీలో ఒకడు అలసిపోయి అనంత లోకాలకు పోతే మిగిలిన వాడు వాడి వికృతానందం కోసం విపరీత బుద్ధితో చీఫ్ గా దిగజారి పోయి అనంత లోకాలకు పోయిన వాడి చేతిలో ఆశపడి బంగపడి బైట పడ్డ వారి జీవితం లోకి తొంగి చూడటం మొదలు పెట్టాడు.ఇంకెముంది ఎన్నో ఎన్నెన్నో తప్పులు చేస్తూ లేని ఆదరణ, కావాలన్న రాని రూపాయి ..పొందాలన్న సాధ్యం కాని రూపం కోసం ఇతరుల రూపాలను సంకిస్తూ బ్రతుకు సాగిస్తున్న బడ్డి కొట్టు ఒకటి తమ కుటుంబం బజారున పడ్డ ఇతరుల కుటుంబాలను బజారు కీడ్చాలన్న బజారు బామ్మర్ది ఒకడు తోడై కొప్పులకు నిప్పు పెట్టారు. ఆ నిప్పు పెట్టి అక్కడ మంటలు రేగుతుంటే ఆకోట గది తలుపులు మూసుకుపోయాయి. ఆతరువాత మత్తెక్కి మదమెక్కి కొట్టుకుంటూ మానవత్వం మరిచిపోయి మానవ జన్మ కే అసహ్యం పుట్టేలా మాటలు మాట్లాడుతూ ఉంటే ఈ మానవ మృగాలకు ముగింపు పలికే రోజు రాకపోతుందా అని ఎదురు చూస్తోంది మహిలా లోకం. ఇక్కడ కవి వర్ణన లో భాగంగా ఆకాశం తాకే ఏ మేడకయిన ఆధారం లేకపోతుందా ఈ లోకం లో అన్నట్లు గా నేల చూడని వీరి కళ్ళు ముందుకు పోతు పదిమంది సంతోషం కోసం ఒకరు బాధ పడక వీడి సంతోషం కోసం పదిమందిని గుండెల్లో వేదన నింపుతూ పరువు తక్కువుగా బ్రతి కేస్తున్నారు. ఇలా ఆకోట లో జరుగుతున్న కుట్రలల్లో ఎన్ని కొంపలు కూలుస్తున్నారో తెలిస్తే కోట ఎప్పుడు కూలుతుందా అని కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు ఆ కళల ప్రపంచంలో కాలిపోతున్న కొందరు.

**కోట కథలో ఒక భాగం**

మొదటిపేజీ తరువాయి

# భారత్ శక్తిని ప్రపంచం మొత్తం చూసింది..

ఈ విధంగా సదుపాయాలు, సదుపాయాల లేమిని మించి కోట్లాది మంది భక్తులు భక్తితో ఒకచోటకు చేరటం అతిపెద్ద బలం. కానీ ఈ ఉత్సాహం ఇంతటితోనే ఆగకూడదు' అని మోదీ అన్నారు.ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా 2025 జనవరి 13న మొదలై ఫిబ్రవరి 26 వరకు కొనసాగింది. కోట్లాదిమంది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించి తరించారు. కుంభమేళా ముగిసిన తర్వాత ప్రధాని మోదీ ఓ పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. 'దేశంలో సరికొత్త ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసిందని, ఇదే స్ఫూర్తితో, ఇదే ఆత్మవిశ్వాసంతో వికసిత భారత్ దిశగా అడుగులు వేయడానికి పునరంకితం కావాలని' మోదీ పిలుపునిచ్చారు. 'ఆధ్యాత్మిక వేడుకలో ఏమైనా పొరపాట్లు జరిగితే క్షమించాలని గంగ, యమున, సరస్వతి నదీమ తల్లులతోపాటు ప్రజల్ని కోరారు. తన దృష్టిలో ప్రజలూ దేవుడి ప్రతిరూపాలే' అని పేర్కొన్నారు. "ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదు. అమెరికా జనాభా కంటే దాదాపు రెండింతల మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అంచనాలను మించి ప్రజలు, భక్తులు తరలివచ్చారు. ఐక్యతతో ఈ మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది" అని అప్పుడు తన బ్లాగ్‌లో మోదీ రాశారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కనిపించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేనని ఆయన అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

### 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజన.. ఆయా గ్రూపులకు వేర్వేరు రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణ శాసనసభ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించింది. 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. గ్రూపు-1లోని అత్యంత వెనుకబడిన 15 కులాలకు 1 శాతం రిజర్వేషన్, మాదిగలు ఉన్న గ్రూప్-2లోని కులాలకు 9 శాతం రిజర్వేషన్, మాలలు ఉన్న గ్రూప్-3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగిందని తెలిపారు.దశాబ్దాల పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, ఇన్నాళ్లకు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సమస్య పరిష్కారం కావడం ఆనందంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించామని ఆయన గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని తెలిపారు. కమిషన్ నివేదికను మార్చకుండా ఆమోదించామని వెల్లడించారు.

# సిటిజన్స్ సర్వీసెస్‌కు గేమ్‌ఛేంజర్‌గా 'మన మిత్ర' : మంత్రి లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వాట్సప్ గవర్నెన్స్‌పై అసెంబ్లీలో లఘు చర్చపై ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపు మాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని, చంద్రబాబు పౌరసేవలను ఈ-సేవగా మార్చి జనం వద్దకు పాలన తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్థం చేసుకున్నానని చెప్పారు. సర్కార్ నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి వారిదని వివరించారు. అందుకే ప్రజలకు సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించుకున్నామని లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత వైఎస్సార్సీపీ హయాంలో వేధించారని ఆరోపించారు. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్స్ తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్స్ ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతానని తెలిపారు. ఇందుకోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీనికోసం వాడుకోవాలని భావించామని లోకేశ్ వెల్లడించారు.'ప్రస్తుతం 200ల పౌరసేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నాం. మన మిత్ర పేరిట వీటిని అందిస్తున్నాం. ఏఐ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నాం. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్స్ సేవలు ఉంటాయి. ఈ నెలాఖరుకు 300ల పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే వీటిని తీసుకొచ్చాం. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నాం. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని' లోకేశ్ తెలిపారు.ఏఐ చాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్స్ సేవలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందన్నారు.

ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారని వారందరికీ ఈ సేవలు ఆయా లాంగ్వేజస్‌లోనే అందుతాయని చెప్పారు. మరోవైపు ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్స్ సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయని లోకేశ్ వివరించారు.కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి లోకేశ్ స్పష్టంచేశారు. అలాగే ప్రజలకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని చెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవడం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారులకు వెళ్తుందని లోకేశ్ పేర్కొన్నారు. 'ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుంది. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉంది సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయి.

వాట్సప్ గవర్నెన్స్ సేవలను ఏపీ ప్రారంభించగానే అటు మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టింది. గ్రామవార్డు సచివాలయాలు తీసుకొచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించింది. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్ వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని' లోకేశ్ స్పష్టంచేశారు.
ప్రజలు కావాలనుకుంటే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా లేదంటే మీసేవా ద్వారా ప్రభుత్వ సేవలు పొందొచ్చని లోకేశ్ అన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ఒక్కసారి ధృవీకరణ పత్రం జారీ అయితే అది శాశ్వతంగా ఇచ్చినట్టేనని చెప్పారు. ధాన్యం సేకరణను కూడా వాట్సప్ గవర్నెన్స్‌తో అనుసంధానం చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. సర్కార్ అంటే కార్యాలయం కాదని అందించే సేవలు గుర్తుకు రావాలన్నారు. ఏది అమలు చేసినా ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేస్తామని లోకేశ్ తెలిపారు.

# పెద్దఎత్తున ప్రైవేటు, విదేశీ వర్సిటీలను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి

### -అమరావతిలో బిట్స్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నిల్ ఇచ్చింది
### -అమరావతిలో డీప్ టెక్, విశాఖలో ఎఐ వర్సిటీలు రాబోతున్నాయి
### -ప్రైవేటు యూనివర్సిటీల సవరణ బిల్లు చర్చలో మంత్రి నారా లోకేష్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రైవేటు, విదేశీ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాని నిర్ణయించాం, దేశంలో పేరెన్నికగన్న బిట్స్ ను అమరావతిలో ఏర్పాటుకు 70ఎకరాలు కేటాయిస్తూ ఇటీవల కేబినెట్ ఆమోదం తెలిపింది. టాటా గ్రూప్, ఎల్ అండ్ టి, ఐఐటి మద్రాసు, యూనివర్సిటీ ఆఫ్ టోక్యోతో కలిసి డీప్ టెక్ యూనివర్సిటీ చేయాలని నిర్ణయించాం. దీనిని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్దీకరణ సవరణ బిల్లు – 2025 ను మంత్రి నారా లోకేష్ శాసన సభలో ప్రవేశపెడుతూ... దేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది, వివిధ ఫారిన్ వర్సిటీల క్యాంపస్ లను రాష్ట్రానికి రప్పించాలన్నది సభ్యుల మనోగతం. 2016లో ప్రైవేటు వర్సిటీల చట్టం తేవడం జరిగింది. గత ప్రభుత్వం దీనికి 5సవరణలు చేసింది, అవి యుజిసి గైడ్ లైన్స్ కి విరుద్ధంగా ఉన్నాయి. గ్రీన్ ఫీల్డ్ వర్సిటీ ఏర్పాటు చేయాలంటే టాప్ -100 గ్లోబల్ వర్సిటీతో జాయింట్ డిగ్రీ ఉండాలని నిబంధన విధించారు. ఈ విషయంలో యుజిసి నిబంధనలు వేరుగా ఉన్నాయి. పూర్తిస్థాయిలో చర్చించి, ఆ చట్టాన్ని సవరించాల్సి ఉంది. విశాఖలో ఎఐ వర్సిటీ, అమరావతిలో స్పోర్ట్ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. పలు ప్రైవేటు వర్సిటీలు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డుతో చర్చలు జరుపుతున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఎఎంఇ వర్సిటీ ఫిలిప్పీన్స్ ఆసక్తి కనబర్చాయి. ఇతర వర్సిటీల ప్రతినిధులు కూడా చర్చలకు వస్తున్నారు. పెద్దఎత్తున ప్రైవేటు రంగంలో భారత్ లో టాప్ వర్సిటీలతోపాటు విదేశీ యూనివర్సిటీలను ఎపికి తెచ్చేవిధంగా ప్రోత్సహిస్తాం.

కేవలం అమరావతి, విశాఖపట్నంకే కాకుండా అన్నిప్రాంతాలకు తెస్తాం. ఇన్సెంటివ్ లు అధికంగా ఇచ్చి రాయలసీమకు కూడా వర్సిటీలు రప్పించేం దుకు కృషి చేస్తున్నాం. కనిగిరి ప్రాంతానికి ట్రిపుల్ ఐటి ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తాం. ఆంధ్రకేసరి యూనివర్సిటీని 2022లో ఎటువంటి శాంక్షన్ పోస్టులు లేకుండా ఎలాంటి పోస్టులు లేకుండా ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేశారు. దీనివల్ల ప్రొఫెసర్లు, సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతానికి దాతలు కూడా ముందుకు వస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన మెకానిజం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆంధ్రకేసరి యూనివర్సిటీని కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ విద్యకు ప్రాధాన్యత నిస్తుంది. ప్రధానంగా ఉన్నత విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. 2016లో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు ఒక ప్రత్యేక చట్టాన్ని ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం తేవడం జరిగింది.

చంద్రబాబునాయుడు గారు అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో విశాఖపట్నానికి సెంచురియన్ వర్సిటీ మంజూరుచేసి, 75ఎకరాలు, 4.75లక్షల చదరపు అడుగుల్లో భవనాలు ఏర్పాటుచేశారు. 23 ప్రోగ్రామ్ లలో 133మంది అధ్యాపకుల ద్వారా 2550మంది విద్యార్థులు అక్కడ శిక్షణపొందుతున్నారు. దీనికి అనుబంధంగా 8 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, 3 ఇంక్యుబేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయి. ఇందుకు సంబంధించిన ట్రస్ట్ పరిధి ఒరిస్సాలో ఉండటంతో కొన్ని పాలనపరమైన సమస్యలను వారు ఎదుర్కోవాల్సి వచ్చింది, సకాలంలో నిధులు వారికి రాలేదు. ఈ వర్సిటీ అభివృద్ధికి స్పాన్సరింగ్ బాడీగా ఎపిలో అనుమతి ఇవ్వాలని, ఇన్ కం ట్యాక్స్ సియుటిఎఫ్ ఎపి కింద ఉంచాలని వారు కోరారు. వర్సిటీలకు సంబంధించి సవరణ చేయాలంటే శాసనసభ, మండలికి మాత్రమే అధికారం ఉంది. అందుకే ఈ సవరణ బిల్లు ప్రతిపాదిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.అంతకుముందుకు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రైవేటు విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రంలోకి అనుమతించే విషయమై పరిశీలించాలని కోరారు.

బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... రాష్ట్రం నుంచి లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకోసం ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్తు న్నారు. దీనివల్ల రాష్ట్ర సంపద కూడా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతోంది. కొన్ని వర్సిటీలు ఇక్కడ ఏర్పాటుచేసినా ఐటి, జిఎస్ టి రిజిస్ట్రేషన్ వేరే ప్రాంతాల్లో ఉండటం వల్ల ఆదాయం అక్కడకు వెళుతోంది. ప్రైవేటు యూనివర్సిటీలు ఇంకా పెద్దఎత్తున రాష్ట్రానికి రప్పించేందుకు సబ్సిడీపై వారికి భూములు ఇవ్వాలి. మన రాష్ట్రంలో కూడా ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున జాతీయ, అంతర్జాతీయస్థాయి వర్సిటీలను ప్రోత్సహించాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ... కనిగిరిలో ట్రిపుల్ ఐటి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది, తిరిగి ప్రారంభించాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఆంధ్రకేసరి యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.




# పలాస లో విద్యుత్ మీటర్ రీడర్స్ ఆందోళన

ప్రజాభూమి పలాస:
విద్యుత్ మేటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని పలాస విద్యుత్ కార్యాలయం వద్ద మంగళవారం విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు చాపర వేణు మాట్లాడుతూ ఉన్న సంవత్సరాలుగా విద్యుత్ మీటర్ రీడర్స్ గా విధులు నిర్వహిస్తున్న కార్మికులను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డును పడేసారని వాపోయారు స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరారు.



## పలాసలో పీ 4 సర్వేలు పరిశీలించిన ఎంపీడీవో

ప్రజాభూమి పలాస:
పలాస మండల పరిధిలోని గురుదాస్ పురం గ్రామ సచివాలయంలో జరుగుతున్న పీ 4 సర్వేను ఎంపీడీవో వసంత్ కుమార్ మంగళవారం పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ నేటి సాయంత్రానికి సర్వే పూర్తి చేయాలన్నారు ఖచ్చితమైన సమాచారంతో సర్వే పూర్తి చేయాలని నియమించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలు

ప్రజాభూమి పలాస:
పలాస మండలం లోని చిన్న గురుదాస్ పురం గ్రామంలో ఎంప్లాయిస్ హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ నుండి 30వ తేదీ వరకు అనగా రెండు రోజులపాటు జిల్లా స్థాయి ఆవహనిత కాబట్టి పోటీలు నిర్వహించబడును ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి 15000 రూపాయలు ద్వితీయ బహుమతి 12 వేల రూపాయలు తృతీయ బహుమతి పదివేల రూపాయలు చతుర్ద బహుమతి పదివేల రూపాయలు బెస్ట్ రైడర్ 2000 రూపాయలు బెస్ట్ డిఫెండర్ 2000 రూపాయలు బెస్ట్ ఆల్రౌండర్ 3000 రూపాయలు తో పాటు సీడ్ బహుకరించబడును అలాగే కబడ్డీ పోటీలు పాల్గొని క్రీడాకారులకు ఉచిత వసతితో పాటు భోజన సదుపాయం కల్పించబడును పాల్గొనే అభ్యర్థులు తన చిరునామాలు పాడిన కృష్ణారావు 7063942370 జనగా ధర్మారావు 9073527344 పాలెం రమేష్ 9908226194 నెంబర్లకు చంపడానికి చిన్న గుల్లేశ్వరం గ్రామం ప్రజల సహకారంతో ఈ కబడ్డీ పోటీలు నిర్వహించబడినవి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరడం జరిగింది అలాగే క్రీడా అభిమానులు క్రీడాకారులు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనవలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు

# అంతరిక్షం నుండి తిరిగివస్తున్న సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ

న్యూఢిల్లీ:భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ 9 నెలల తర్వాత భూమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు సునీతా విలియమ్స్‌కు లేఖ రాశారు. మీరు భారతీయుల హృదయాల్లో నిలిచి ఉన్నారని పేర్కొన్నారు.సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ సుమారు తొమ్మిది నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో ఉన్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున గం.3.27 నిమిషాలకు వారు భూమి పైకి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించింది.ప్రధాని నరేంద్ర మోదీ రాసిన లేఖను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. మీరు వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ మా హృదయాలకు దగ్గరగానే ఉన్నారని పేర్కొన్నారు. భారత ప్రజలు మీరు ఆరోగ్యంగా ఉండాలని, ఈ మిషన్‌లో మీరు విజయం సాధించాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మీరు తిరిగి వచ్చిన తర్వాత భారత్ లో పర్యటిస్తారని ఆశిస్తున్నాం అని మోదీ లేఖలో తెలిపారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## ఏలేశ్వరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిది, . ఏలేశ్వరం



కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి అలియాస్ బుజ్జి అన్నారు మంగళవారం ఆయన ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో గ్రావిల్ రోడ్డుని తూర్పు లక్ష్మీపురం గ్రామాలలో నూతనంగా నిర్మించే సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో గ్రామాల అభివృద్ధి పూర్తిగా క్షీణించిందన్నారు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దోచిందని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం 2024వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ వర్గాలను చేపట్టడంతో పల్లెలకు వెలుగు నిస్తుందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధిని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించిందన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ సహాయ సహకారాలతో ఏలేశ్వరం మండలంలోని రూరల్ ప్రాంత గ్రామాల అభివృద్ధికి ఆమె పూర్తి సహకారాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా గొల్లపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు పోలేపల్లి శ్రీకాంత్ బుచ్చిరాజు గంగిశెట్టి సత్యనారాయణ వీర రెడ్డి మంగతాయారు ఎంపీటీసీ సభ్యులు శివప్రసాద్ ఎంపీడీవో సత్యనారాయణ ఆయా ప్రాంతాల సచివాలయ ఉద్యోగులు , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి అంగన్వాడి సెంటర్లో పోషకాలతో కూడిన ఆకుకూరలను పండించాలి : ఎంపీడీవో నాతి బుజ్జి

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పెంచిన ఆకు కూరలను మురారి గ్రామంలో ఉన్న నాలుగు అంగనవాడీ కేంద్రాలకు ఎంపీడీఓ నాతి బుజ్జి పంపిణీ చేసారు. ప్రతీ అంగనవాడీ కేంద్రం వద్ద అవకాశం ఉన్నంతవరకు పోషణ వాటికలు అభివృద్ధి చేసి, ఆకుకూరలు కూరగాయలు పెంచడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అంగనవాడీ కార్యకర్తలకు ఎంపీడీఓ తెలిపారు. అంగన్వాడి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రరావు, కార్యాలయ సిబ్బంది, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పరిశీలించిన డెవలప్మెంట్ అథారిటీ పడ. పిడి. క్షేత్ర వర్షిని

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) పీడీ చైత్ర వర్షిణి మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు మరియు పీ.ఆర్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. తొలుత ఆమె కుమారపురం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, మినీ గోకులం, కల్వర్టు పనులను, ఫక్రుద్దీన్ పాలెంలోని ఉపాధి కూలీలు చేస్తున్న పనులను, హార్టికల్చర్,బండ్ ప్లాంటేషన్,ట్యాంక్ డిసిల్టింగ్ పనులు , కంపోస్ట్ పీట్ తదితర పనులను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీడీ చైత్ర వర్షిణి..ఉపాధి హామీ పథకం కూలీలతో ముచ్చటించారు. అనంతరం ఆమె తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న బి టీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు, అలాగే చెందుర్తి, వన్నెపూడి గ్రామాల్లో నిర్మాణంలో వున్న ఫార్మ్ పోండ్ పనులని పరిశీలించారు ఈ పరిశీలనలో పీడీ వెంట ఏపీడీ పి.వశంతమాధవి,ఏపీవో లు, టెక్నికల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు

## ఎందరికో స్పూర్తి ప్రదాత డొక్కా సీతమ్మ

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్

ప్రజా భూమి జగ్గంపేట

ప్రతి మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు తన సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో కురుమల్ల నాగేశ్వరరావు, రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్, గంధం ప్రభాకర్,కాకిలేటి బాబ్జి, పాఠం శెట్టి రమేష్, సత్తి సోమరాజు,గోన శివ, కనకరాజు, అడబాల వీరబాబు,రాంరెడ్డి ఇతరులు పాల్గొన్నారు



## ఆర్వోఎఫ్ఆర్ పట్టాలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- హరిత విస్తీర్ణం పెంపునకు సమన్వయంతో పనిచేయాలి
- అటవీ భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట నిఘా అవసరం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అర్హులైన వారికి ఇబ్బంది లేకుండా ఆర్వోఎఫ్ఆర్ (రికార్డ్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్) పట్టాల పంపిణీకి సంబంధించి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన అటవీ శాఖ సమీక్షా సమావేశం జరిగింది. ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ, హరిత విస్తీర్ణం పెంపు, ఆక్రమణల నియంత్రణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు జిల్లాలో పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని.. పచ్చదనం పెంచేలా వినూత్న కార్యాచరణతో అడుగులు వేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని వివిధ నీటి వనరుల గట్ల వెంబడి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మొక్కల వల్ల పర్యావరణానికి మేలు జరగడంతో పాటు గట్లు కూడా బలంగా ఉంటాయని వివరించారు. జిల్లాలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట నిఘా అవసరమని.. ఏవైనా ఆక్రమణలను గుర్తిస్తే అటవీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో కూడిన జాయింట్ తనిఖీల బృందాలు క్షేత్రస్థాయి తనిఖీలు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాస్థాయిలో అటవీ శాఖకు సంబంధించి సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఎఫ్వో జి.సతీష్, ఎఫ్ఆర్వో కె.శ్రీనివాసులురెడ్డి, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఎ.రవీంద్రరావు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్ష నిర్వహణలో అధికారుల చేతివాటం ఉందా....?

**అలాగైతే ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ చైతన్య విద్యా సంస్థకు చెందిన 70 మంది విద్యార్థులను..... లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే ఒకే చోట పరీక్షలు నిర్వహించేందుకు అనుమతులు ఎవరిచ్చారు....?**

**పబ్లిక్ పరీక్షలకు జంబ్లింగ్ సిస్టం మామూలే.... అయితే ఆ కేంద్రంలో ప్రవేట్ సెక్టార్ కి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను ఒకే చోట ఎందుకు పరీక్షలు రాసేందుకు అనుమతులు ఇచ్చారు.....**

**రూరల్ ప్రాంత విద్యార్థులకు లింగంపత్తిలోనే పరీక్షలు రాయడానికి అనుమతించగా.... ఎర్రవరం ప్రైవేట్ సెక్టార్ కి చెందిన శ్రీ సూర్య విద్యార్థులను ఎందుకు అర్బన్ ఏరియా ఏలేశ్వరంలో పరిశీల నిర్మిస్తున్నారు అధికారులు జవాబు చెప్పాలి....?**

ప్రజాభూమి ప్రతినిధి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జ్



కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం మండల హెడ్ క్వార్టర్ కి సమీపంలో ఉన్న శ్రీ చైతన్య ప్రైవేట్ యాజమాన్యానికి చెందిన 70 మంది విద్యార్థులను పాఠశాలలో పరీక్షలు రాయడానికి అధికారులు అనుమతులు ఇచ్చారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులను ప్రజా భూమి ప్రశ్నించగా ఈ విధంగా సమాధానాలు వచ్చాయి ఏలేశ్వరం ప్రభుత్వ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 160 మంది విద్యార్థులు శ్రీవిద్య ప్రైవేట్ పాఠశాలలో 120 మంది విద్యార్థులు కోనేటి పడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది భాష్యం ప్రైవేటు పాఠశాలలో 270 మంది లింగంపర్తి ప్రభుత్వ పాఠశాలలో 210 మంది తోపాటు శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాల కు చెందిన 70 మంది విద్యార్థులు సోమవారం తెలుగు పరీక్షను రాశారు. ఒకే పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఈ పబ్లిక్ పరిషలను ఒక్కో పాఠశాలకు 10 మంది చొప్పున మండల కేంద్రమైన ఏలేశ్వరంలో ఉన్న వివిధ పాఠశాలలకు విద్యార్థులను పరిశీల నిమిత్తం అధికారులు నియమించారు అయితే ప్రైవేట్ యాజమాన్యానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న 70 మంది విద్యార్థులను లింగంపర్తి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసేందుకు అనుమతులు మంజూరు చేశారు. ఈ అనుమతులలో అధికారులకు ప్రైవేట్ యాజమాన్యం చేతులు తడిపినట్లు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అయితే ఏలేశ్వరం పట్టణములో ప్రభుత్వ పాఠశాలలైన జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏపీ బాలికల గురుకుల పాఠశాల ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న శ్రీవిద్య పాఠశాల ఆర్జీలియం పాఠశాల ఏలేశ్వరం పబ్లిక్ పాఠశాల శ్రీ చైతన్య పాఠశాల భాష్యం పాఠశాల ఉన్నాయి. అయితే ఏపీ ఆర్ ఎస్ పాఠశాల తో పాటు ఆర్జీలియం ఏలేశ్వరం పబ్లిక్ పాఠశాల లకు ప్రభుత్వం అనుమతులు లేకుండా ఆయా యాజమాన్యం లిగత పూర్వక అభ్యర్థన మేరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. దీనితో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు కూడా ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను పరీక్షలకు అనుమతులు మంజూరు చేశారు.

ఇందులో చిన్న మతలబుతో శ్రీ చైతన్య ప్రైవేటు యాజమాన్యం ఒకే పాఠశాలలో తమ విద్యార్థులను పరీక్షలు రాసుకునేందుకు కృషి చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు పైరవీలు ు చేయించుకుని ఈ పాఠశాల తమ విద్యార్థులను లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే విధంగా విధాన నిర్ణయం తీసుకొని ప్రభుత్వ అధికారులను మననం చేసుకున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇదంతా ఆ పాఠశాల ర్యాంకుల కోసమే ఆడిన నాటకమని వారు విమర్శించారు. అయితే పాఠశాల యాజమాన్యం తో పాటు స్థానిక మండల విద్యాశాఖ అధికారుల సహకారంతోనే ఉన్నతాధికారులు ఎస్ ఎస్ సి బోర్డు కు ప్రతిపాదనలు పంపడంతో ఆ పాఠశాలకు లింగంపత్తి లోనే తమ విద్యార్థులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసుకునేందుకు అనుమతులను సంపాదించారు. అయితే జిల్లా విద్యాశాఖ అధికారి గాని ప్రభుత్వనికి చెందిన అన్ని పరీక్షలకు నిర్వహించే అసిస్టెంట్ కమిషనర్ ప్రమేయం గాని దీనిలో లేదని అంటుంటే నేనంతటికీ కారణం ఆయా పాఠశాల యాజమాన్యాలు తోపాటు మండల విద్యాశాఖ అధికారి సిఫార్సులే ఇందు కారణమని ఉన్నతాధికారులు తెలుస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారి అయితే ఈ పరీక్షల నిర్వహణకు ఎటువంటి సంబంధం లేదని చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నతాధికారులకు దృష్టికి ఈ విషయం తీసుకుని వెళితే ఆయా శాఖాధికారులు చిందిస్థాయి అధికారుల సిఫార్సులని తాము ఎస్ ఎస్ సి బోర్డుకి పంపుతామని వారి ఆదేశాల మేరకే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తేల్చి చెప్పారు. అయితే అసలు దొంగ ఎవరు అనేది ప్రభుత్వమే నిర్ణయించాలని ఏలేశ్వరం మండలంలో రూరల్ ప్రాంతంలో విద్యాభ్యాసం చేస్తున్న తల్లిదండ్రులు విద్యార్థులు నిగ్గు తేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏలేశ్వరం మండలంలో 12 గ్రామపంచాయతీలు ఉండగా ఏలేశ్వరం నగర్ పంచాయతీ కావడంతో మిగతా 11 గ్రామపంచాయతీలో ఉన్న జె అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురం పెద్దనాపల్లి ఎర్రవరం తిరుమాలి ప్రాంతాలలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నవి ఆయా ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కేవలం లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి పబ్లిక్ పరీక్షను రాయవలసి ఉంది. ఈ నేపథ్యంలో కేవలం జడ్డింగి అన్నవరం, లింగంపర్తి శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాల కు చెందిన విద్యార్థులు 280 మంది పరీక్షలు రాస్తున్నట్లు అధికారులు వెల్లడించారు లింగంపర్తి జై అన్నవరం గ్రామాలకు చెందిన 210 మంది విద్యార్థులతో పాటు శ్రీ చైతన్య పాఠశాల కు చెందిన 70 మంది విద్యార్థులు ఈ పాఠశాలలోనే పరీక్షలు రాయడంలో అంతర్యం ఏంటని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు చేతు వాటం చవిచూసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి దీనిపై ప్రభుత్వం ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే దర్యాప్తు నిర్ణయించి చర్యలు చేపట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాకినాడ తీరంలోని నావెల్ ఎన్ ఎంక్లేవ్ లో నిర్వహించే టైగర్ టీం ఎఫ్ 25 కోసం అవసరమైన సివిల్ సహకారాన్ని అందించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి జే వెంకట్రావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ తీరంలోని నేవల్ ఎన్ క్లేవ్ లో వచ్చే ఏప్రియల్ 8 నుండి 13వ తేదీ వరకూ భారత్, అమెరికా వాయుసేనా దళాలు ఉమ్మడిగా నిర్వహించనున్న టైగర్ ట్రియంఫ్-25 సైనిక విన్యాసాల కొరకు అవసరమైన సివిల్ సహకారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కోరారు.

మంగళవారం మధ్యాహ్నం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు అధ్యక్షతన ఆయన ఛాంబరులో ఏప్రియల్ 8 నుండి 13 వరకూ కాకినాడ తీరంలో సైనిక విన్యాసాల నిర్వహణపై సైనిక, సివిల్ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సివిల్-మిలటరీ లైజాన్ అధికారి కమాండర్ వై.కె.కిషోర్ మాట్లాడుతూ భారత్, అమెరికా వాయుసేనల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రియల్ 1 నుండి 13వ తేదీ వరకూ టైగర్ ట్రియంఫ్-25 పేరిట ఉమ్మడి సైనిక విన్యాసాలను విశాఖపట్నం, కాకినాడ తీరాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రియల్ 8 నుండి 13వ తేదీ వరకూ కాకినాడ తీరంలోని నేవల్ ఎన్ క్లేవ్ లో యాంఫీబియస్ విన్యాసాలు సముద్రంలోను, ఉపరితలంపైన జరుగుతాయని, ఈ కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు వివిధ ప్రభుత్వ శాఖలు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ మేరకు సైనికాధికారులు కోరిన అంశాలపై శాఖల వారిగా చేపట్టవలసిన చర్యలను డిఆర్ఓ వెంకట్రావు ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఏప్రియల్ 7వ తేదీ నాటికి విన్యాసాలు జరిగే కాంపింగ్ సైట్ లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయించాలని, అలాగే విన్యాసాలు జరిగే వారం రోజులు పారిశుద్య నిర్వహణకు అవసరమైన సిబ్బంది, యంత్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయితీ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ నీటితో నింపిన రెండు ఫైర్ టెండర్లను, సిబ్బందిని వారం రోజులు అందుబాటులో ఉంచాలని కోరారు. విన్యాసాలు జరిగే ప్రాంతంలో స్టేట్ హైవే బ్లాకింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు, క్రౌడ్ నియంత్రణ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు. అలాగే సైనిక అధికారులు, సిబ్బంది, సామాగ్రిని విశాఖపట్నం, కాకినాడల మధ్య సంచరించే రూట్లలో రోడ్ కాన్వాయ్ ఆపరేషన్స్ కు అవసరమైన సహకారాన్ని సైనిక అధికారులకు అందించాలన్నారు. సైనిక విన్యాసాలు దృష్యా ప్రవేశ అనుమతి ఉండని నో పబ్లిక్ జోన్ ప్రాంతాల గురించి నేవల్ ఎన్ క్లేవ్ పరిసర గ్రామాల ప్రజలందరికీ సమాచారాన్ని పంచాయితీ కార్యదర్శుల ద్వారా తెలియజేయాలని డిపిఓ ను కోరారు. అలాగే సముద్రంలో విన్యాసాలు జరిగే ప్రాంతానికి సమీపంలోకి మత్స్యకారుల బోట్లు ప్రవేశించకుండా మత్స్య శాఖ, మెరైన్ పోలీస్ శాఖలు కట్టుదిట్టం చేయాలన్నారు. ప్రధమ చికిత్స అందించేందుకు కాకినాడలోని వివిధ ప్రయివేట్ ఆసుపత్రులనుండి అడ్వాన్సు లైఫ్ సపోర్టింగ్ సిస్టమ్స్ కలిగిన ఆంబులెన్స్ లను వారం రోజులు అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ ను కోరారు. 11వ తేదీన ఉన్నత సైనిక అధికారులు విన్యాసాల సందర్శించనున్న 11వ తేదీన ఉదయం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తారని,ఇందుకు అవసరమైన మీడియా సమన్వయం చేపట్టాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిని కోరారు. అంతర్జాతీయ సైనిక దళాల భాగస్వామ్యంతో భారత సైన్యం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టైగర్ ట్రియంఫ్-25 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వంతో సహకరించాలని డిఆర్ఓ వెంకట్రావు కోరారు. ఈ సమావేశంలో సైనిక అధికారి టివివి ప్రసాద్, మైరైన్ పోలీస్ అధికారి రామ్మోహన్ రెడ్డి, రూరల్ సిఐ చైతన్య కృష్ణ, ఎంహెచ్ఓ డా.పృధ్వీ, మత్స్యశాఖ అధికారి అనూరాధ, కెఎస్పిఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, పంచాయితీ, ఇంటిలిజెన్స్, సమాచార శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి.

### మున్సిపల్ చైర్మన్ కు బీజేపీ శ్రేణులు వినతి.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణ పుర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించి రోగాలబారిన పడకుండా చూడాలని పలువురు బిజెపి శ్రేణులు మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీ దేవిని కోరారు.ఈమేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె చాంబర్లో కలిసి మంచినీటి పరిస్థితి సరిగా లేని విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళి ప్రస్తుతం సరఫరా చేస్తున్న వాటర్ నమోనాలు చూపించి పట్టణంలో మంచినీటి సరఫరా దుస్థితిని వివరించారు .వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఆటంకం లేకుండా త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు.అలాగే 13వ వార్డులో రోడ్డు,డ్రైనేజీల నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేసి పూర్తి చేయాలని ఈసందర్భంగా కోరారు.ఇదే పరిస్థితిని అక్కడికి వచ్చిన ఉన్నత అధికారులకు సైతం వివరించి మంచినీటి నమూనాలు చూపించారు.ఈ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈసందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సలాది సతీష్ నాయుడు ,కొట్టువాడ హరిబాబు ,కొట్టువాడ అప్పాజీ ,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే పోలవరం నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది

ప్రజాభూమి,వి.ఆర్.పురం



పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితులు అవుతున్న ప్రజలకు కూటమి ప్రభుత్వం తోనే న్యాయం జరుగుతుందని, టీడీపీ సీనియర్ నాయకుడు జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రేకపల్లి తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఆర్ అండ్ ఆర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించిన ఆర్ అండ్ ఆర్ అధికారి(ఐటీడీఏ పీవో చింతూరు) చింతూరు వారికి, పోలవరం అధికారులకు మండల అధికారులకు మండల కూటమి నాయకులు పీవో అపూర్వ భరత్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రజల వద్దకు ఒక ఐఏఎస్ అధికారిని తీసుకువచ్చి వారి సమస్యను పరిష్కారం దిశగ కార్యక్రమం నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనని, వందకి వంద శాతం పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేది ఈ కూటమి ప్రభుత్వం ద్వారానే అని కూటమి నాయకులు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు మూలకాల సాయికృష్ణ, బొర్రా నరేష్ కుమార్, బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్దు, బిరపు ప్రకాశరావు, ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నిర్వాసితుల ఐక్యతతో స్పందించిన అధికారులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




నిర్వాసితుల సమస్యలపై మరో ఉద్యమానికి సిద్ధమవ్వాలని ఈనెల 11వ తేదీన నిర్వాసితుల ఐక్యతతో మండలంలో జరిగిన అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో స్పందించిన అధికారులు మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద చింతూరు ఐ టి డి ఎ పీవో సంబంధిత అధికారులు సదస్సు ఏర్పాటు చేసి ప్రేయారిటీ గ్రామాల పీడిఎఫ్ సమస్యలను పరిష్కరించడం, దరఖాస్తులు స్వీకరించడాన్ని సి.పి.యం పార్టీ స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా నాయకులు సున్నం.రాజులు, పులి.సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కొరకు హడావిడి సభలు కాకుండా పూర్తి స్థాయిలో ప్రజలకు సమాచారం తెలిపి గ్రామాల స్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని, ఆయా గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. నిర్వాసితులు ఐక్యంగా ఉద్యమిస్తే తప్ప నిర్వాసితులందరికి పూర్తి న్యాయం జరగదని వారు అన్నారు. 41.15 కాంటూర్ నిర్వాసిత గ్రామాల పునరావాస కాలనీలు అన్ని సత్వరమే పూర్తిచేయాలని, కాలనీ ఇల్లు, రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలానే అట్టి గ్రామాల్లో అక్కడక్కడ డి పారం పట్టా మరియు కొండపోడు భూములకు పరిహారం రాలేదని వాటి కూడా పరిహారం ఇప్పించే ఏర్పాటు చేయాలని . 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకుల పరిహారం, పునరావాసం కోసం పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ప%శీ%కు సత్తిబాబు, పోడియం. శ్రీరామమూర్తి, కదల కొండయ్య రెడ్డి, సీరపు తాతబాబు, కుంజ కన్నయ్య, ఖాదర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు మరో అవకాశం కల్పించండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మంగళవారం రేఖపల్లి తాసిల్దార్ కార్యాలయంలో కూనవరం వి ఆర్ పురం మండలాలలో కాంటూర్ ఫేస్ వన్ బి లో పిడిఎఫ్ లో మిస్ అయిన వారి దరఖాస్తులను చింతూరు ఐటీడీఏ పిఓ, సంబంధిత అధికారులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూనవరం నిర్వాసితుల అఖిలపక్షం కమిటీ ఆధ్వర్యంలో పిఓ ని కలిసి పిడిఎఫ్ లో మిస్ అయినవారికి పూర్తి సమాచారం లేకపోవడం వల్ల ఈరోజు అందరూ దరఖాస్తు చేసుకోలేకపోయారనీ, కావున వారికి మరో అవకాశం ఇవ్వాల్సిందిగా వారు కోరారు. దీనికి స్పందించిన పీవో వచ్చే శుక్రవారం కూడా దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారనీ, వారం రోజుల్లో గ్రామసభలు నిర్వహిస్తామని, ప్రతి నిర్వాసితులను ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకోవడం జరుగుతుందని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని పిఓ అపుర్వాభారత్ ఈ సందర్భంగా తెలిపారని కూనవరం పంచాయితీ సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత ప్రజలు, రెండు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పీడీఎఫ్ లో లేని పోలవరం నిర్వాసితుల నుండి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని రేఖపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం చింతూరు ఐటీడీఏ పీవో, సంభందిత అధికారుల ఆద్వర్యంలో పీడీఎఫ్ లో లేని పోలవరం నిర్వాసితుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు నిర్వాసిత ప్రజలనుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. విఆర్ పురం మండలం నుంచి 510 దరఖాస్తులు రాగా, కూనవరం మండలం నుంచి 503 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క పీడీఎఫ్ కు ప్రాజెక్ట్ అధికారి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రతి పీడీఎఫ్ సమస్య స్వయంగా తెలుసుకుని సవివరంగా తెలియ చేసారు. ప్రతి పీడీఎఫ్ కు పోలవరం పరిహారంలో న్యాయం చేయుట జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ పేర్కొన్నారు.

## గిరిజనులకు సేవ చేయటం అదృష్టంగా భావించండి

### అధికారులకు ఎస్ టి ఎస్ సి కమిషన్ మెంబర్ జటావత్ హుస్సేన్ నాయక్ సూచన

ప్రజా భూమి, అశ్వరావుపేట





అమాయక గిరిజనులకు సేవ చేసే అవకాశం కలగటం ఉద్యోగులు ఓ అదృష్టంగా భావించాలని కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ సూచించారు. మంగళవారం పలు గ్రామాల్లోని గ్రామ సభలో పాల్గొని ప్రసంగిస్తూ, మారుమూల కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు సేవ చేసుకునే అవకాశం అధికారులకు దక్కిందని అటువంటి అధికారులు మీ కార్యాలయాలకు వచ్చే గిరిజనుల పట్ల మర్యాద పూర్వకముగా పలకరించి వారి సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తే జీవితాంతం గిరిజనులు మిమ్మల్ని దేవుళ్ళ భావిస్తారని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. మంగళవారం నాడు కావడిగుండ్ల, గాండ్ల గూడెం కొండరెడ్ల గ్రామంలలో ఏర్పాటుచేసిన గ్రామసభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ కోనల్లో నివసించే గిరిజనులకు అడవులపై పూర్తి ఆధిపత్యం ఉందని అందుకు ఫారెస్ట్ అధికారులు అడ్డు చెప్పరాదని, అడవులలో దొరికే అటవీ ఫలాలతో మొదలుకొని ప్రతి అంశంలో వారికి హక్కు ఉంటుందని అన్నారు. కొండరెడ్ల గిరిజనులు నివసించే ఆవాసాలలో తప్పనిసరిగా రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఫారెస్ట్ అధికారులు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని, ఫారెస్ట్ చట్టంలో ఏమైనా లోసుగులు ఉంటే గిరిజనుల సౌకర్యార్థం సవరించాలని, 9 కొండ రెడ్ల గ్రామాలలో ఉన్న గిరిజనులకు రోడ్డు, కరెంటు సౌకర్యం ఒక నెలలో పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అలాగే 152 సర్వే నంబర్ కింద 3372 ఎకరాల పొలం గిరిజనులకు సాగు చేసుకోవడానికి సమస్యగా ఉన్నందున దానికి సంబంధించిన సమస్యను కూడా 15 రోజుల్లో పరిష్కరించాలని, ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం ఆర్టిసి ఎండి సజనర్ తో మాట్లాడి వారం రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. దేశంలో 12 కోట్ల గిరిజనులు నివసిస్తున్న తండాలను అభివృద్ధి దిశలో తీసుకు వెళ్ళడానికి ఎస్టి కమిషన్ కేంద్ర ప్రభుత్వం నియమించిందని అందుకు గిరిజనులు ఏ సమస్య ఉన్న వెంటనే ప్రత్యేక వెబ్సైట్ www.ncst.nic.in లేదా jatothu hussain @ncst.nic.in ద్వారా దరఖాస్తు తో పాటు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి తనకు తెలియజేయాలని మీ యొక్క సమస్యను తప్పనిసరిగా పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ కావడి గుండ్ల, గాండ్ల గూడెం గ్రామాలలోని గిరిజన రైతులకు సంబంధించిన పోడు పట్టాలు దాదాపు 60 మంది గిరిజనులకు అందించడం జరిగిందని , త్వరలో గిరిజన యువతి యువకుల సౌకర్యార్థం దమ్మపేట, అశ్వరావుపేటలలో జాబ్ మేళా నిర్వహిస్తామని, గాండ్ల గూడెం నుండి చెన్నాపురం వెళ్లడానికి 5 కిలోమీటర్ల మీద రోడ్డు వేయడానికి డిసెంబర్ మాసంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించడం జరిగిందని, ప్రతిపాదనలో రాగానే ఫారెస్ట్ వారి క్లియరెన్స్ తీసుకొని రోడ్డు నిర్మాణం పూర్తిచేసి తొందర్లోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని, పోడు పట్టాలు తీసుకున్న రైతులు తక్కువ దిగుబడితో అధిక లాభాలు వచ్చే పంటలు వేసుకోవాలని, అలాగే బోర్లు మోటార్లు వేయని పొలాలలో చెక్ డ్యాములు తప్పనిసరిగా వేసవిలో కట్టిస్తామని, ఐటీడీఏ భద్రాచలానికి రావడానికి ఇబ్బందులు పడుతున్న గిరిజనుల సౌకర్యార్థం ప్రతి నెలకు ఒకసారి దమ్మపేటలో మినీ గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని, అలాగే ఐటీడీఏ కార్యాలయంకు వచ్చే గిరిజనులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి రావడానికి కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని తప్పనిసరిగా గిరిజనులు ఆ కంప్లైంట్ బాక్స్ లో వేయాలని అన్నారు. తనను సంప్రదించడానికి గిరిజనులు సోమా, గురువారాలలో రావచ్చని, మిగతా రోజులలో సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఐటీడీఏకు రావాలని అన్నారు. అనంతరం వివిధ సమస్యల గురించి గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు అనంతరం దారా ప్రసాద్ చైర్మన్ ఆధ్వర్యంలో మళ్ళాయిగూడెం, రామన్నగూడెం గ్రామంలోని 12 మంది సభ్యులు, 180 మంది రైతులు కలిసి నడుపుతున్న జీవా ప్రాజెక్ట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన తృణధాన్యాలు, చిరుధాన్యాల స్టాల్ ను పరిశీలించి, వాటితో తయారుచేసిన వంటకాలను తినిచూశారు. ఈ కార్యక్రమంలో జీవిఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు, ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి, ఎస్సీ ఎన్పీడీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఏ టి డి ఓ చంద్రమోహన్, మాజీ సర్పంచులు భూలక్ష్మి, చిలకమ్మా, డి ఈ బాపనయ్య, ఏఈ ప్రసాద్ ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని ప్రశ్నించే దమ్ము జనసేన ఎమ్మెల్యేలకు మాత్రమే ఉంది

**అవినీతిపై పోరాడే శక్తి డిప్యూటీ సీఎంకు ఉంది**

**పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి విజ్ఞప్తి.**

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



పోలవరం & చింతలపూడి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ విషయం లో ప్రజలను ప్రభుత్వాన్ని దళారులు దోచుకున్న వైనం పై అసెంబ్లీ లో గళం ఎత్తి సిబిసిఐడి ఎంక్వైరీ వేయించి, ఏ రకంగా సంభదిత కార్యాలయాల్లో క్లర్క్ నుండి ఎస్ డి సి మరియు పై అధికారుల వరకు ఎలా దోచుకున్నారో దళారులకు ఎలా సహకరించారు, పెట్టిన బిల్లును మళ్ళీ మళ్ళీ పెట్టి నిజమైన లబ్ధి దారులు వెళ్తే మీ దస్త్రాలు సరిగా లేవు పలానా దళారిని కలవండి అని చెప్పి దండుకున్న వైనం . జీలుగుమిల్లి మండలంలోని దర్భ గూడెం, స్వర్ణ వారి గూడెం గ్రామాలలో రైతుల నుండి కోటాది రూపాయలు దోచుకున్నారు. చెట్టు పుట్ట పేరు చెప్పి అక్రమ బిల్లులు పెట్టుకున్నారు. బిల్లులు పడ్డ రోజునే మీకు ఎక్కువ డబ్బులు పడ్డాయి తిరిగి పాలన ఎకౌంటు కొట్టించండి అని అక్రమ సంపాదనకు పాల్పడ్డారు. నిజమైన లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. నిజమైన లబ్ధిదారులకు నేటి వరకు కూడా చెట్టు పుట్టకు డబ్బులు పడలేదని, ఆఫీసులో చుట్టూ అధికారులు చుట్టూ తిరగలేక కాళ్ళు అడుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో పెళ్లిళ్లు కూడా ఆగిపోయాయి. అక్రమ సంపాదనతో చెలరేగిపోయి బాధితులను బెదిరించడం, ఎవరికైన చెబితే మీకు ఎక్కువ సొమ్ము వేయించాం మాతో పాటు మీరు జైలుకు వెళ్తారు అని బెదిరించడం, స్థానిక పోలీస్ వారిని మేనేజ్ చెయడం ఇలా పదుల సంఖ్యలో దళారులు అమాయక గిరిజనులు గిరిజనేతరులను భారీ స్థాయిలో దోచుకుతిన్న సొమ్ములను కక్కించి నియోజక వర్గంలో తిరుగులేని ఎమ్మెల్యేగా పేరు పొందాలని ఈ ప్రాంతపు నిర్వాసితులు కోరుతున్నారు. లబ్ధిదారులు చేతులెత్తి మొక్కుతున్నారు. అందుకు అనుగుణంగా పోలవరం శాసనసభ్యులు శాసనసభలో లేవనెత్తుతారని ఆశాభావంగా ఎదురుచూస్తున్నారు

## ప్రమాద భరితంగా మారిన మద్దిగట్ల రుద్రంకోట మధ్య రహదారి

**ఇరుకు రహదారిలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళనలు వ్యక్తం చేస్తున్న ప్రజలు.**

ప్రజాభూమి, వేలేరుపాడు





మండలంలోని మద్దిగట్ల రుద్రంకోట మధ్య రహదారి ప్రమాద భరితంగా మారింది. ఈ రహదారి గుండా ఒక వాహనం వెళితే ,మనిషి సైతం తప్పుకునే వీలు లేక పోతుంది. ఈ విధంగా ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గోదావరి పెద్దబాబు వరదలకు కొట్టుకుపోయిన ఈ రహదారి మరమ్మత పనులను గుత్తి దారులకు ప్రభుత్వం అప్పగించిన సంగతి అందరికీ తెలిసిందే! కాగా సదరు గుత్తేదారు తూతూ మంత్రముగా పనులు ముగించుకుని బిల్లులు చేసుకుని సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. వీరు కేవలం ధనార్జనైయంగా ప్రజల సౌకర్యాలను గాలికి వదిలి అరకొర పనులు చేయటంతో అవస్థలు పాలు కావటం ప్రజలవంతయింది. ఇప్పటికే ఎన్నో రకాల వాహనాలు పడిపోవటం జరిగింది ప్రస్తుతం మొక్కజొన్నలు తోలుకునే ట్రాక్టర్ ఇరుకు రహదారిలో అటుగా వెళుతూ ప్రమాదవశాత్తు తిరగల బడి ఎంతో నష్టం వాటిల్లింది. అయితే ట్రాక్టర్ డ్రైవర్ తెలివిగా దూకి వేయడంతో ప్రాణం నష్టమైతే తప్పింది కానీ రైతుకు సంబంధించిన మొక్కజొన్న విత్తనాలన్నీ నేలపాలయ్యాయి. ఇది గనక సరిపోయింది ఇదే రహదారిపై అనునిత్యం వందలాది వాహనాలు వేలాదిగా కూలీలు వ్యవసాయ పనులుకై వెళుతూ ఉంటారు. ఏ సమయంలో ఏ ఆటో గాని టాక్టర్ గాని తిరగబడితే ఎన్ని ప్రాణాలు గాలిలో కలుస్తాయో అన్న ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు ఆ విషయం పట్టించుకో కపోవటం ఏ రాజకీయ పలుకుబడు ఉపయోగపడుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సదరు రహదారి వ్యవహారంపై విచారణ జరిపి సంబంధిత గుత్తేదారు ద్వారా మిగిలి ఉన్న పనులను పూర్తి చేపించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పిసా చట్టంపై ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు

ప్రజాభూమి,బుట్టాయగూడెం




పిసా చట్టంపై ప్రజా ప్రతినిధులకు, తదితరులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డైరెక్టర్,ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ ఆదేశాలతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీపీ జడ్పిటిసి, కొత్తగా ఎన్నికైన పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు, స్వయం సహాయక సంఘాల లీడర్లకు, సచివాలయ సిబ్బందికి, మండల స్థాయి అధికారులకు రోజుకి రెండు బ్యాచ్ ల చొప్పున రోజుకి 200 మందికి వ తేదీనుండి 26 వ తేదీ వరకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సద ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సదస్సులో పిసా చట్టం1996, చట్టం పై అవగాహన, పీసా నియమాలు, అటవీ హక్కుల చట్టం 2006 నియమాలు, పీసా గ్రామసభలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, పిసా యొక్క- 7 ప్రణాళికలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సు ఎస్ సి ఆర్ డి జాయింట్ డైరెక్టర్ రమణ, డి ఎల్ డి ఓ రాజు, ఎంపీడీవో కె.జ్యోతి, ఎన్ ఐ ఆర్ టి (ఎస్ హెచ్ జి ) శ్రీను, హాజరయ్యారు.

## నాటుసారా రహిత జిల్లా లక్ష్యంగా కొత్త నవోదయం

- సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను సమాజం నుంచి దూరం చేద్దాం..
- రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో విస్తృత అవగాహన కార్యక్రమాలు
- నవోదయం 2.0 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



గ్రామాన్ని, మండలాన్ని, జిల్లాను తద్వారా రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చేందుకు, సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

మంగళవారం తిరువూరులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన నవోదయం 2.0 కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. అధికారులతో కలిసి ప్రత్యేక ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా తిరువూరు డివిజన్లో అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపిస్తున్నాయని.. ఈ నేపథ్యంలో సారా తాగితే అధోగతి.. మానితే పురోగతి నినాదంతో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నామన్నారు. మొదటి దశ నవోదయం మంచి ఫలితాలు ఇచ్చిందని.. ఇదే స్ఫూర్తితో పూర్తి నిర్మూలన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0ను ప్రారంభించినట్లు వివరించారు. గుర్తించిన ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని.. అదేవిధంగా జిల్లాస్థాయి కమిటీ కూడా సేవలందిస్తుందన్నారు. కమిటీల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాటుసారాను ఓ వ్యాపారంగా మార్చుకున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. జీవనోపాధి కోసం నాటుసారా కాస్తున్న వారిని గుర్తించి.. వారికి అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు దిశగా నడిపించడం జరుగుతుందని.. వివిధ పథకాల ద్వారా చేయూతనందించనున్నట్లు తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. తిరువూరు డివిజన్లో అయిదు గ్రూప్-ఎ గ్రామాలు (నాటుసారా కాయడం, అమ్మడం) ఉన్నాయని, అదేవిధంగా 9 గ్రూప్-బి గ్రామాలు (నాటుసారా తయారీ) ఉన్నాయన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల పరిధిలో 26 గ్రామాలను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లాలో ఎక్కడా నాటుసారాను తయారు చేయడం లేదా విక్రయించే కార్యకలాపాలు లేకుండా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇలా వివిధ శాఖల సమన్వయంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. నాటుసారా తాగడం వల్ల శాశ్వత అంధత్వంతో పాటు వివిధ అనారోగ్యాల బారినపడటం జరుగుతుందని.. కిడ్నీ వ్యాధులకు ఈ నాటుసారా కూడా ఒక కారణమని ఈ నేపథ్యంలో ఎక్కడా నాటుసారా ఆనవాళ్లు కనపడకుండా అందరూ సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రదర్శనలతో పాటు ప్రత్యేక పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది.

కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ వై.శ్రీనివాసచౌదరి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, వివిధ మండల కమిటీల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## ఆర్టీసీ కాంప్లెక్స్ లో జేఎన్టీయూకే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జెఎన్టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడలోని ఆర్టిసి బస్ స్టేషన్ నందు భారీ పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డా.జి. శ్యామ్కుమార్ అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ముందుగా యూనివర్శిటీ మెయిన్ గేట్ వద్ద ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్ ప్రారంభించగా యుసిఇకె ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్. మోహన్రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. జివిఎస్ఆర్. దీక్షితులు, ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ నుంచి సంజయ్ కుమార్ లు విచ్చేశారు.ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డా. జి.శ్యామ్కుమార్ మాట్లాడుతూ కేంద్ర యువజన వ్యవహారాలు %ఢ% క్రీడల మంత్రిత్వ శాఖ మరియు హైదరాబాద్లోని ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టరేట్ మార్గదర్శకాల ప్రకారం ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఎం. రామకృష్ణ సహకారంతో కాకినాడలోని ఆర్టిసి బస్ స్టేషన్ వద్ద భారీ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 200మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొని చెత్తను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్టియుకె అండ్ యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.రమణాజీ, ఎంవిఎస్వి. కిరణ్మయి, డా.పి. వీరలక్ష్మి, బోధనేతర సిబ్బంది, జెఎన్టియుకె మరియు అనుబంధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కాకినాడ ఆర్టిసి డిపో మేనేజర్ ధర్మారావు, ఆర్ టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్

### ( పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ) ప్రాజెక్ట్ డైరెక్టర్ చైతన్య వర్షిని

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) పీడీ చైత్ర వర్షిణి మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు మరియు పీ.ఆర్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. తొలుత ఆమె కుమారపురం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, మినీ గోకులం, కల్వర్టు పనులను, ఫక్రుద్దీన్ పాలెంలోనిఁ ఉపాధి కూలీలు చేస్తున్న పనులను, హార్టికల్చర్,బండ్ ప్లాంటేషన్,ట్యాంక్ డిసిల్టింగ్ పనులు , కంపోస్ట్ పీట్ తదితర పనులను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీడీ చైత్ర వర్షిణి..ఉపాధి హామీ పథకం కూలీలతో ముచ్చటించారు. అనంతరం ఆమె తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న బి టీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు, అలాగే చెందుర్తి, వన్నెపూడి గ్రామాల్లో నిర్మాణంలో వున్న ఫార్మ్ పోండ్ పనులని పరిశీలించారు ఈ పరిశీలనలో పీడీ వెంట ఏపీడీ పి.వశంతమాధవి,ఏపీవో లు, టెక్నికల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## తన తండ్రి 35వ వర్ధంతి సందర్భంగా మారుమూల గ్రామీణ మర్రివీడిలో విజయ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సకిరెడ్డి విజయబాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో ప్రముఖ వైద్య నిపుణులు సఖిరెడ్డి విజయబాబు తండ్రి వెంకటేశ్వరరావు 35 వ వర్ధంతి సందర్భంగా విజయ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయబాబు గారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది పిఠాపురం సి ఎం సి ఆసుపత్రి వారిచే కంటి వైద్యం, డాక్టర్ వెంకట్ చే ఆర్థోపెడిక్, ఫిజియేషన్ వైద్య సేవలుఅందిస్తూ మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినదిమర్రి వీడు గ్రామంలో ప్రజలందరూ వైద్య సేవలను వినియోగించు కున్నారు.ఈ వైద్య శిబిరంలో పెద్దలు జొన్నాడ రామ్ గోపాల్ గారు సకి రెడ్డి లక్ష్మణరావు పల్లెల చంటిబాబు మర్రివీడు ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయాలి

## జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం జగ్గంపేట టౌన్ హాల్ ఆవరణలో జరిగింది. జగ్గంపేట నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అధితిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజవర్గం నాలుగు మండలాల్లో బూత్ కమిటీలు నూటికి నూరు శాతం పూర్తి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని మరింత బలోపేతం చేసి అభ్యర్థులు విజయం సాధించేందుకు కృషి చేయాలని గ్రామ, మండల కమిటీలు వేసి పూర్తి చేసుకోవాలని వారు అన్నారు. పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పనిచేయాలని బిజెపి క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు గండి కొండలరావు (నాని), డివిఎన్ రాజు కాకినాడ జిల్లా ఉపాధ్యక్షురాలు కామినేని జయశ్రీ, చోడిశెట్టి రమేష్ బాబు, జగ్గంపేట అసెంబ్లీ కో కన్వీనర్ కోన వెంకట సురేష్, జగ్గంపేట మండల అధ్యక్షుడు పల్లా రాము, గండేపల్లి మండల అధ్యక్షుడు తోరాటి వెంకన్న, గోకవరం మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన దొర తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం

ప్రజా భూమి కిర్లంపూడి,



కిర్లంపూడి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు యడాలి రాంబాబు ఆధ్వర్యంలో కిర్లంపూడి గ్రామంలో విజ్ఞాన భారతి స్కూల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త మండల అధ్యక్షుడు ఎన్నిక కొరకు అభిప్రాయ సేకరణ జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు,నియోజవర్గ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శులు దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు, గండి కొండలరావు,మట్టా మంగరాజు,కామినేని జయశ్రీ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కంటా కాశీ విశ్వనాథం,దొడ్డా అప్పారావు,శరకణం రాజబాబు,కోనేటి శ్రీనివాస్, బాలిన వెంకటేశ్వరరావు, బొడ్డేటి సత్య నారాయణ, ఐ వి వి సత్యనారాయణ, ఏనుగుపల్లి జలబాబు,మత్స వెంకటరమణ,గోడి లక్ష్మి, భువనగిరి కాశి విశ్వనాథం, అల్లు శివరామకృష్ణ,ఆడారి రామచంద్ర,భూమనాదుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు త్రాగునీరు తదితర ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టండి

### -అధికారులను ఆదేశించిన కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు తాగునీరుకు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శంఖవరం మండలం అన్నవరం సత్యనారాయణ స్వామిని ఆలయాన్ని దర్శించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి. సుబ్బారావు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధాన ఆలయం, యంత్రాలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. నిత్య కళ్యాణ మండపం పక్కన ఉన్న మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. కొండవాలు ప్రాంతానికి అనుకుని ఉన్న ప్రదేశాలను నెలకు ఒకసారి ప్రత్యేక డ్రైవ్ లా చేపట్టి శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పంపా రిజర్వాయర్ లోని స్నానాల ఘట్ ను, పోలవరం లెఫ్ట్ కెనాల్ ఆక్విడేట్ పనులను ఇరిగేషన్, పోలవరం కెనాల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో పంప రిజర్వాయర్లు నీరు, పోలవరం కెనాల్ నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యదేవు దర్శనం నిమిత్తం దేవాలయానికి వచ్చే భక్తులకు అవసరమైన తాగునీరుకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. పంపాలో నీటిలభ్యత, పోలవరం కెనాల్ కు నిర్మాణ పనులు జరుగుతున్నందున ఈ పనులకు ఎటువంటి ఆటంకం తలెత్తకుండా అధికారులతో చర్చించి రెండు మూడు రోజుల్లో తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామ కృష్ణ, వి.నూకరత్నం, ఇరిగేషన్ ఈఈ జి. శేషగిరిరావు, పోలవరం కెనాల్ ఈఈ డి. శ్రీనివా సులు శంఖవరం తహసీల్దార్ ఎ. తాతారావు, ఎంపీడీవో ఎస్ఎస్.శర్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ కె శ్రీదేవి, అన్నవరం గ్రామ సర్పంచ్ చెట్టిబత్తుల కుమార్ రాజా, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం ఏఈలు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఈఈ పాల్గొన్నారు.

## ఏలేశ్వరం బంగారం షాపు చోరీ కేసులో ముద్దాయిలు అరెస్ట్..చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న పోలీస్.

### వివరాలు వెల్లడించిన కాకినాడ జిల్లా ఎస్పీ జీప్ బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశముల మేరకు పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు పర్యవేక్షణలో పత్తిపాడు సీఐ బి సూర్య అప్పారావు మరియు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు గారు మరియు వారి సిబ్బంది పక్కా సమాచారంతో మర్చి 18 తేది మద్యాహ్నం 12 గంటలకు కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామ శివారు ఏలేశ్వరం నుండి ఎర్రవరం వెళ్లే రోడ్డులో తిరుమాలి జంక్షన్ దగ్గరలో ఉన్న రాధాస్వామి సత్సంగ్ బిల్డింగ్ ఎదురుగా రోడ్డుపైన వాహన తనిఖీ చేయుచుండగా పై కేసులో చోరీకి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు ఇచ్చిన సమాచారం మేరకు వివిధ కేసులలో రికవరీ చేసిన చోరీ సొత్తును స్వాధీన పరుచు కొని ముద్దలను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్ పి. బిందు మాధవన్ తెలిపారు .

**అరెస్ట్ చేసిన వ్యక్తిలు వివరములు ఎస్ పి మాటల్లో ఈ విదంగా ఉన్నాయి.**

కరణం కుమార్ అలియాస్ గొల్ల అమర్ రాజ కుమార్ అలియాస్ గువ్వల అమర్ రాజ్ కుమార్ అలియాస్ కోనేటి కుమార్ అలియాస్ కొండేటి కుమార్ అలియాస్ గొల్ల కుమార్, (32) అత్తిరాల గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా,గుమ్మళ్ళ వెంకట సుబ్బయ్య, అలియాస్ శేషు, (38) చలంగారిపల్లే గ్రామం, అట్లూరు మండలం, కడప జిల్లా ఈ కేసులో ఉన్న మొదటి ముద్దాయి పై 30 వరకు దొంగతనం కేసులు ఉన్నాయన్నారు అదేవిధంగా రెండవ ముద్దాయి పై 11 ఎర్ర చందనం కేసులు మరియు 10 దొంగతనం కేసులు ఉన్నాయని తెలిపారు .

ఈ కేసులో మొదటి వాణి పై పై కాకినాడ టూ టౌన్ పిఎస్ లో పొక్సో కేసులో 14 సంవత్సరాలు జైలు శిక్ష పడగా అతను అప్పీల్ కి వెళ్లి బెయిల్ తెచ్చుకున్నాడు. ప్రస్తుతం బెయిల్ పై ఉండి నేరాలు చేస్తున్నాడన్నారు .2023 వ సంవత్సరంలో కడప జైల్లో వీరు ఇద్దరూ వేరువేరు కేసుల్లో రిమాండ్ లో ఉండి జైల్లో వీరిద్దరూ కలుసు కోవడం ఆ పై స్నేహం ఏర్పడిందన్నారు .అప్పటి నుండి వీరు ఇద్దరు కలిసి అనేక నేరాలకు పాల్పడుతున్నారని ఎస్ పి బిందు మాధవన్ తెలిపారు . 2024 లో సిద్దవటం పిఎస్ పరిధిలో దొంగతనం కేసులో వీరిద్దరూ జైలులో ఉండి 2024 డిసెంబర్ నెలలో బెయిలు పై విడుదలైనారు. ఇప్పటి వరకు వీరు ఇద్దరు కలిసి 4 బంగారం షాపులలో దొంగతనలు చేసారన్నారు.వీరిద్దరూ 2025 జనవరి 19 రాత్రి అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఒక ఇంటిలో దొంగతనం చేసి ఆ తరువాత నక్కపల్లి నుండి తుని వచ్చి అక్కడ తుని రైల్వే స్టేషన్ లో పార్క్ చేసినటువంటి బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ ను దొంగతనం చేసారన్నారు.

వీరు ఇద్దరూ గత ఫిబ్రవరి 9వ తేదీ న అర్ధ రాత్రి ఏలేశ్వరం పరిధిలో గల సిద్ధనాథ్ జ్యువెలర్స్ లో దొంగతనం చేసారన్నారు . ఆ తరువాత మార్చ్ మొదటి వారం లో ఈ కేసులో రెండవ ముద్దాయి ఆత్మకూరు కోర్ట్ వాయిదాకి వెళ్లి ఆ రాత్రి జె ఆర్ పేటలో ఒక ఇంట్లో దొంగతనం చేసారన్నారు.ఈ సంధర్భంగా ముద్దాయిలను పట్టుకోవడంలో మరియు రికవరీ చేయడంలో ప్రత్యేక కృషి చేసిన ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు అన్నవరం ఎస్సై జి శ్రీ హరి బాబు ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు రౌతులపూడి ఎస్సై జి వెంకటేశ్వరరావు పాటు పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరి రాజు ని సిబ్బందిని ఎస్పీ.బిందు మాధవ్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో పెద్దాపురం డిఎస్పీ డి. శ్రీ హరి రాజు, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు, ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామ లింగేశ్వరరావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్ళికానుక చెక్కులు అందజేసిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన గంగిరెడ్ల హరికృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు43,603 కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన గుద్దాటి చక్రమ్మకు36250 రూపాయలు వారి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ప్రభుత్వం వారు అందజేసిన చెక్కులను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతు నవీన్ చేతుల మీదుగా అందజేశారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పేదింటి ఆడబిడ్డకు అందజేస్తున్న పెళ్ళికానుక గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట కు చెందిన పొన్నాడ చంద్రకళ దుర్గాప్రసాద్ దంపతులకు, జగ్గంపేట గ్రామానికి చెందిన మణిపావని శివరామకృష్ణ దంపతులకు 20,000 రూపాయలు చొప్పున రెండు జంటలకు అందజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, రేఖ బుల్లి రాజు, కుంచే రామకృష్ణ, పాఠం శెట్టి రవి, బోదిరెడ్ల సుబ్బారావు, నంది బాలకృష్ణ, కరణం బోరయ్య, బొడ్డేటి సుమన్, నాండ్ల చిరంజీవి, మేడిశెట్టి నారాయణరావు, గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థిక సాయం: ఎస్సి, ఎస్టీ, బిసి లబ్దిదారులకు వర్తింపు..

### కాకినాడ జిల్లా హౌసింగ్ పీడీ ఎన్ వివి సత్యనారాయణ..

ప్రజా భూమి జగ్గంపేట



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎసి, బిసి గృహాల లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేసేందుకు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా హౌసింగ్ పీడీ ఎన్.వి.వి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం హౌసింగ్ పీడీ తన సిబ్బందితో జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను తనిఖీ చేశారు.లబ్ధిదారులతోమాట్లాడారు.. ఇప్పటికే గృహాల నిర్మాణంలో ఉన్న వారికి అదనంగా నిధులు మంజూరు అయినట్లు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఆర్థిక సహాయంపై జిఓ జారీ చేయడం జరిగిందన్నారు.ఎస్సీ, బిసి లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టి లబ్దిదారులకు రూ. 75వేలు, ఎస్టీలలో అట్టడుగున జీవిస్తున్న (పివిటిజి) వార్కి రూ. లక్ష అదనపు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న రూ.1.8 లక్షల యూనిట్ వ్యయానికి అదనంగా ఈ అదనపు ఆర్థిక సహాయం గృహ నిర్మాణ లబ్దిదారులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ వేణుగోపాలస్వామి, జగ్గంపేట హౌసింగ్ ఏఈ టీ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు,

## ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ కు సన్నద్ధమవుతున్న టీమ్‌లు

ప్రజాభూమి గండేపల్లి.



ఆదిత్య విశ్వవిద్యాలయం లో సోమవారం ప్రారంభమైన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2025 సీజన్–5" పోటీలు రెండవ రోజు లో పలు టెక్నిక్ అంశాలు లో టెక్నికల్ టీమ్ పరిశీలిస్తూ సాగింది.. వివిధ కళాశాలల నుంచి వచ్చిన టీమ్ లు మండుటెండను సైతం లెక్క చేయకుండా తమ తమ పనుల్లో నిమగ్నమయ్యారు. . ట్రయిల్ రన్ నిర్వహిస్తూ టీమ్ సభ్యులు విద్యార్థులలో ఉత్సాహాన్ని ఉత్కంఠను నింపుతూ ఉండగా ఆదిత్య క్యాంపస్ లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మొదటి రోజు ప్రారంభ కార్యక్రమం అనంతరం టెక్నికల్ తనిఖీ –1 ,టెక్నికల్ తనిఖీ – 2 , కాస్ట్ ప్లాన్ , బిజినెస్ ప్లాన్ మొదలగు స్టాటిక్ ఈవెంట్స్ నిర్వహించారు. రెండో రోజు బ్రేకింగ్ టెస్ట్ ,యాక్సిల్ రేషన్, స్కిడ్ పాడ్ , ఆటో క్రోస్ టెస్ట్ మొదలు డైనమిక్ ఈవెంట్స్



జరిగాయి .19–03–2025 బుధవారం మూడో రోజు న ఎండురన్స్ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 3.30 గంటల వరకు సుమారు గంటన్నర సేపు జరుగుతుంది. ఉత్కంఠగా సాగే ఈ ఎండురన్స్ పోటీకి ముఖ్య అతిథిగా డాక్టర్ గంగా రెడ్డి , అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ అఫ్ అడ్వాన్స్ ఇంజనీరింగ్ గ్రూప్ , బెంగళూరు నుండి వస్తున్నారని డిప్యూటీ ప్రో –ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ, రిజిస్టర్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్ లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి ,కోఆర్డినేటర్స్ .కే .నాగ సురేష్, అడ్డూరి సీతారామమూర్తి , ప్రాజెక్ట్ అసోసియేట్ ఎం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## రథసారథి యూనియన్ సభ్యులకు ఐడీ కార్డులు పంపిణీ

ప్రజాభూమి అమలాపురం



మోటారు వాహనా డ్రైవర్లు అందరూ కలసి ఒక యూనియన్ గా ఉండటం మంచిపరిణామని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ కె ఆర్ రవికుమార్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ డి కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. వాసంశెట్టి సత్యానందం ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్నరథసారథి యూనియన్ సభ్యులకు మంగళ వారం అమలాపురం లారీ ఆఫీసు వద్ద వారు ముఖ్య అతిథులుగా పాల్గొనిఐ డి కార్డులను పంపిణీచేసారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ అందరు కలసి ఒక యూనియన్ స్థాపించి కలసికట్టుగా యూనియన్‌స్థాపించుకోవడం మంచి పరిణామం అని, అలాగే రోడ్డు మీద తిరిగేటప్పుడు వాహనాల యొక్క రికార్డ్స్ అన్నీ చూసుకుని, మోటర్ వెహికల్ రూల్స్ కరెక్ట్ గా పాటిస్తూ వాహనాలు నడుపుకోవాలని వాహనానికి సంబందించిన రికార్డు భద్రంగా దగ్గర పెట్టుకోవాలని సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో రథసారథి యూనియన్ ప్రెసిడెంటు వాసంశెట్టి సత్యానందం, వైస్ ప్రెసిడెంట్ దంగేటి దుర్గాప్రసాద్, సెక్రెటరీ మంద దుర్గారావు, జాయింట్ సెక్రటరి నక్కా రాజేష్ మ్, ట్రెజరర్ యర్రా నరసింహ స్వామీ, ముఖ్య సలాదారు కడలి జగదీష్, గౌరవ అధ్యక్షులు పాములూరి చందు, మెంబెర్స్ గెడ్డం శ్రీరామ్ కుమార్, జంగా వెంకటేష్ మరియు యునియాన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమలాపురం లో కోర్ట్ సినిమా ప్రదర్శన నిలుపుదల

ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వెంకటరమణ థియేటర్లో కోర్ట్ సినిమా ప్రదర్శన రెవెన్యూ అధికారులు నిలిపివేసారు.సినిమా టిక్కెట్ల అధిక ధరలకు అమ్ముతున్నారని వచ్చిన వార్తలపై స్పందించిన రెవెన్యూ అధికారులు వెంకటరమణ థియేటర్లో మంగళవారం తనిఖీలుచేపట్టారుఆర్డీవో కె.మాధవి, ఎమ్మార్వో అశోక్ వారి సిబ్బందితో విచారణ చేపట్టారు.110 రూపాయలకు అమ్మాల్సిన కోర్ట్ సినిమా టికెట్ 150 రూపాయలకు అమ్మినట్లు గుర్తించారు.థియేటర్ లైసెన్స్ రెన్యువల్ చేయలేదని ఆర్డీవో కె.మాధవి తెలిపారు.థియేటర్ రికార్డులు స్వాధీనం చేసికున్నారు. విచారణ పూర్తయ్యే వరకూ సినిమా నిలిపివేయాలని ఆర్డీవో కె.మాధవి ఆదేశాలు జారీచేసారు.

## ఆధార్ అప్డేట్ ప్రత్యేక కౌంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి :గోకవరం



భారతీయ తపాలా శాఖ రాజమండ్రి పోస్టల్ డివిజన్ ఆధ్వర్యములో ఆధార్ మొబైల్ ఫోన్ అనుసంధానం మరియు అప్డేట్ కొరకు ప్రత్యేక కౌంటర్లు అందుబాటులోనికి తీసుకువచ్చిందని, వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం డివిజన్ పోస్టల్ అధికారి (ఐపీఓ) తాతు నాయుడు మంగళవారం కోరారు. గోకవరం పోస్ట్ ఆఫిస్ ను సందర్శించిన ఆయన పత్రిక ప్రకటన విడుదల చేసారు. రాజమండ్రి ప్రధాన పోస్టాఫీసుతో పాటుగా దానవాయిపేట,ఆర్యాపురం, శ్రీరామ్ నగర్, ధవళేశ్వరం, కడియం, ద్వారపూడి, అనపర్తి, మండపేట, రామచంద్రపురం పోస్టాఫీసులతో పాటు ఇతర పోస్టాఫీసులలో వందకు పైగా మొబైల్ అప్డేట్ కౌంటర్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల నుండి ప్రత్యక్ష నగదు బదిలీలకు, రైతులకు భూ ఆధార్ రిజిస్ట్రీ కొరకు, కేంద్ర ఆరోగ్య శాఖ ద్వారా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల జారీ కొరకు, ఒకే దేశం, ఒకే రేషన్ కార్డు పథకం కొరకు, డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర ఆర్.టి.ఒ. సేవల కొరకు, ఉద్యోగుల ఈపిఎఫ్ సేవల కొరకు, ఆదాయపు పన్ను ఈ ఫైలింగ్ కొరకు మరియు ఇతర ప్రభుత్వ పథకాల కొరకు ఆధార్ మొబైల్ అనుసంధానం మరియు అప్డేట్ అనివార్యం అని, అంతేకాక పేరు, పుట్టిన తేదీ, లింగ మరియు చిరునామా మార్పులు ఆన్లైన్ ద్వారా స్వయంగా మార్పు చేసుకొనుటకు కూడా ఆధార్ మొబైల్ అనుసంధానం మరియు తప్పనిసరి కావున ప్రజలందరూ పోస్టాఫీసులో లభించే ఈ సేవలను వినియోగించుకోవలసినదిగా ఆయన డివిజన్ పోస్టల్ అధికారి తాతు నాయుడు కోరారు కోరారు.

## కోడి పందాల శిబిరంపై పోలిసులు మెరుపుదాడి

ప్రజాభూమి గోకవరం:



కోరుకొండ సీఐ వై. సత్యకిషోర్, పర్యవేక్షణలో గోకవరం, కోరుకొండ ఎస్ఐలు వి.ఎన్.వి పవన్ కుమార్, శ్యామ్ సుందర్ వారి సిబ్బందితో మండలంలోని ఇటికాయలపల్లి గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వారిపై మెరుపు దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారినుంచి 7,200/- నగదు, రెండు పందెం కోళ్ళు, రెండు కోడి కత్తులును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. నిర్వహకుడు, కోడి కత్తులు కట్టిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే గోకవరం మండలలో ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహించిన, ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టరిత్యా తగు చర్యలు తీసుకుంటామని గోకవరం ఎస్ఐ హెచ్చరించారు..

## పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

### మున్సిపల్ చైర్మన్ కు బీజేపీ శ్రేణులు వినతి.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణ పుర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించి రోగాలబారిన పడకుండా చూడాలని పలువురు బిజెపి శ్రేణులు మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీ దేవిని కోరారు.ఈమేరకు మంగళ వారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె చాంబర్లో కలిసి మంచినీటి పరిస్థితి సరిగా లేని విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళి ప్రస్తుతం సరఫరా చేస్తున్న వాటర్ నమోనాలు చూపించి పట్టణంలో మంచినీటి సరఫరా దుస్థితిని వివరించారు .వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఆటంకం లేకుండా త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు.అలాగే 13వ వార్డులో రోడ్డు,డ్రైనేజీల నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేసి పూర్తి చేయాలని ఈసందర్భంగా కోరారు.ఇదే పరిస్థితిని అక్కడికి వచ్చిన ఉన్నత అధికారులకు సైతం వివరించి మంచినీటి నమూనాలు చూపించారు.ఈ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈసందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సలాది సతీష్ నాయుడు ,కొట్టువాడ హరిబాబు ,కొట్టువాడ అప్పాజీ ,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ తనిఖీలు.

ప్రజాభూమి, రామచంద్రపురం



నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ సభ్యులు మంగళవారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోట హరిజన పేట రామచంద్రపురం సందర్శించినారు. తమిళనాడు రాష్ట్రం నుంచి, డాక్టర్ వనిత, గుజరాత్ రాష్ట్రం నుండి డాక్టర్ పార్దీవ్ షా లు వచ్చి హాస్పటల్లో రోగులకు అందిస్తున్న సేవలను తనిఖీ చేశారు. మెటర్నిటీ హెల్త్, చైల్డ్ హెల్త్, ఫ్యామిలీ ప్లానింగ్, అంటువ్యాధులు, లేబరేటరీ, ఫార్మసీ, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు మొదలగు సేవలను అడిగి, రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు . గర్భిణీలకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్సల్టెంట్ సునీత , డాక్టర్ హరీష్ , డాక్టర్ హేమ సుధీర్ , డాక్టర్ ప్రియాంక ,డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సూపర్వైజర్ ఇందిర , ఓపి స్టాఫ్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల లక్ష్యాలకనుగుణంగా రుణాల కల్పన జరగాలి

### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆయనఅధ్యక్షతననాలుగవ త్రైమాస్కానికి సంబంధించిసమీక్ష నిర్వహించారు. 2024- 25 సంవత్సరా నికి జిల్లా వార్షిక ప్రణాళిక అమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాదన పురోగతిపై సమీ క్షించారు. ప్రాథమిక రంగ సెక్టార్ వ్యవసాయ రంగం ఆధారంగా ఉన్న కోనసీ మ జిల్లా ఆర్థిక ప్రగతికి ప్రజల సంక్షేమానికి బ్యాంకర్ల భాగ స్వా మ్యం ఎంతైనా అవస రమని తెలి పారు. కౌలు రైతులకు పంట రు ణాలను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. . రుణ ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకో నేందుకు కృషి చే యాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారత పరిశ్రమ స్థాపనకై ఇతోధి కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి కోనసీమ ప్రజానీకం జీవనో పాదులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించా లన్నారు .

అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశిం చారు రుణ లక్ష్యాలను చేరుకొనేందుకు బ్యాంకర్లు జిల్లా అధికారులు, సమ న్వయంతో వ్యవహరిం చాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్స హించడంలో భాగస్వా ములు కావాలని కోరారు. ప్రధాన మంత్రి ఉపాది కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రదానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిది, ఏపీ టిడ్కో పీఎంఎవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమా వేశంలో సమీక్షించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. అర్హులైన వివిధ కార్పొరే షన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్య కారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూ తనివ్వాలని సూచించారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించా లని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచిం చారు. చివరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంధుల కొరకు బ్రెయిలీ లిపి తో రూ పొందించిన ఆర్థిక అక్షరాస్యత పుస్త కాన్ని ఆవిష్కరించా రు తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎ ల్ఆర్సి సమావేశం కు సంబంధిం చిన గత సమావేశపు యూనిట్స్ పై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి కేశవ వర్మ, డి ఆర్ డి ఏ పి డి శివశంకర ప్రసాద్ వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు, సిడ్బి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వివిధ బ్యాంకుల ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ కళాశాలలను సందర్శించిన వీసీఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ


ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలను ను వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ సందర్శించారు. కళాశాలలోని ప్రిన్సిపాల్ కార్యాలయంలో హాజరు పట్టికను సందర్శించి అధ్యాపకులంతా సమయానికి హాజరు కావాలని తెలియజేశారు. కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, కాలేజ్ ఆఫ్ ఫాన్స్ అండ్ టెక్నాలజీలో ఏఏ కోర్సులు నడుస్తున్నాయి, వాటి పరిస్థితులను ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి విజయనిర్మలను అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయంలో భవనాల కొరత కారణంగా కొన్ని క్లాసులు షిఫ్ట్ విధానంలో నడుస్తున్నాయని తెలియజేశారు. అధ్యాపకులతో వీసీ సమావేశమై విద్యాపరమైన పరిశోధనాపరమైన పలు అంశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులంతా పరిశోధనలపై దృష్టి సారించాలని అన్నారు. అన్ని విభాగాలు సదస్సులు నిర్వహిస్తూ పరిశోధనా పత్రాలు రాస్తూ విద్యపరంగా ముందుకు సాగాలన్నారు. యూనివర్ సిటీకి ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ సాధించేదిగా అడుగులు వేద్దాం అన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే పరీక్షలు జరుగుతాయని దానికి తగినట్టుగా అధ్యాపకులు పాఠాలు పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని చెప్పారు. కాలేజ్ ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థుల సహకారంతో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించాలని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఎన్.ఎస్.ఎస్. వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.

## బీజేపీ మండల అధ్యక్షులు బాపన్న దొర ఆధ్వర్యంలో నియోజకవర్గం సమావేశానికి తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

ప్రజాభూమి గోకవరం



జగ్గంపేటలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా గోకవరం మండలంలో బీజేపీ పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలు, కమిటీలు, పలు అంశాలు గురించి ఇనకోటి బాపన్న దొర జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర రావుకి వివరించారు. అనంతరం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు బుక్లెట్లను ఆయనకు అందజేశారు. మండలలో వంద శాతం బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా బిక్కిన విశ్వేశ్వరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకటరెడ్డి, నాయకులు దాసరి ధర్మరాజు, నియోజకవర్గ కో- కన్వీనర్ కోన సురేష్, రైల్వే బోర్డు మెంబర్ వెంకన్న బాబు, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కాకి మణికంఠ, మండిగ వెంకన్న దొర, దాసరి నరసింహారావు, గొంతెన బాపిరాజు, మామిడి వీర వెంకట సత్యనారాయణ, ముమ్మిడివరపు రామకృష్ణ, ముక్క శ్రీను, అడప దొరబాబు, అప్పలరాజు ఆదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు

## అధికారులూ... నా భర్తకు పించను ఇప్పించండి రెండు సంవత్సరాలగా మంచం మీదే ఉంటున్నాడు

### కూటమి ప్రభుత్వం కనికరించాలి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



బ్రెయిన్ ట్యూమర్ వచ్చి రెండేళ్లుగా మంచం మీదే జీవచ్ఛవంగా పడి ఉన్నాడు.నెలనెలా మందులకే వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయి. అటువంటి వ్యక్తికి పించను మంజూరు చేయడానికి అధికారులకు దయకలగడం లేదు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇటువంటి వారికి వెంటనే నెలకు రూ.15 వేలు మంజూరు అవుతున్నాయి. కానీ ఈయన విషయంలో మాత్రం అధికారులు పగబట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

వివరాల్లోకెళ్తే తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్తిబాబు అనే 40 సంవత్సరాల యువకుడుకి దురదృష్టవశాత్తు బ్రెయిన్ ట్యూమర్ వచ్చింది. అప్పటినుంచి మంచం పైనే కదలలేని పరిస్థితుల్లో జీవిస్తున్నాడు. వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన వారు కావడంతో మందులతో వైద్యం చేయించడం భారంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో కనీసం బెడ్ రీడ్ పేషంట్లకు ఇచ్చే నెలకు రూ.15 వేలు పింఛను మంజూరైన కొంత వెసులుబాటు ఉంటుందని ప్రయత్నిస్తున్నారు.ఈయన కుటుంబ సభ్యులు ఎంత ప్రయత్నించినా వైద్య అధికారులు మాత్రం ఎందుకో స్పందించడానికి ఇంకా సమయం రావడం లేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఊరంతా ఇతని పరిస్థితి చెప్పడంతో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి కూడా సత్తిబాబు ఇంటికి వెళ్లి స్వయంగా చూసి చలించి పోయారు. వెంటనే పింఛను వచ్చే ఏర్పాటు చేయాలని ఎంపిడివో రమేష్ కు సూచించారు. వైద్య అధికారులతో కూడా ఫోన్ లో మాట్లాడారు.అయినా పింఛను మంజూరు కాలేదు. అంతకు ముందు నుంచే పించను కోసం వీరు చేయని ప్రయత్నం లేదు.ఆ గ్రామ ఎంపిటీసి నాగిరెడ్డి సూర్య రామకృష్ణ రోజూ ఇతని పరిస్థితిని అధికారులకు తెలియజేస్తూనే ఉన్నారు. అతి కష్టం మీద కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. అక్కడ 90 శాతం వైకల్యాన్ని గుర్తించి ధృవపత్రం ఇచ్చారు.అయినా పింఛను మాత్రం మంజూరు కాలేదు. ప్రస్తుతం అతను శరీర భాగాలలో ఎలాంటి కదలలేక లేవు.ఐడికి వెళ్లే ఇద్దరు చిన్నారులతో ఓపక్క ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మరోపక్క మంచానికే పరిమితమై భర్త ఆరోగ్య పరిస్థితులను చూసుకుంటూ సత్తిబాబు భార్య చక్రవేణి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.సత్తిబాబు కుటుంబ పరిస్థితిని గమనించిన వారంతా మీకు తెలిసిన గ్రూప్ ల ద్వారా పాలకులు, అధికారులకు చేరేలా షేర్ చెయ్యండి.మానవత్వంతో మనం చేసే ఈ ప్రయత్నం ఖచ్చితంగా ఫలించి ఏప్రిల్ నెలలో పింఛను మంజూరవుతుందని ఆశిద్దాం..

## ఆర్టీసీబస్సు ఢీ వృద్ధుడు మృతి

ప్రజాభూమి, రామచంద్రపురం.

స్కూటర్పై వెళుతున్న ఒక రిటైర్డ్ ఉద్యోగిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఘటన రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఈమేరకు మంగళవారం రామచంద్రపురం వి ఎస్ ఎం కాలేజీ సమీపంలో గల కె ఎస్ ఆర్ నగరకు చెందిన పల్లి జీవరత్నం ( 70) ఎస్బిఐ రిటైర్డ్ ఉద్యోగి యాక్టివా స్కూటర్పై వెళుతుండగా రామచంద్రపురం మార్కెట్ సెంటర్ వద్ద ఏలూరు డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ ఢీకొట్టడంతో రక్తపు మడుగులో ఉన్న వ్యక్తిని హుటాహుటిన రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ తరలించారు . అయితే అప్పటికే ఎక్కువ రక్తం పోవడంతో జీవరత్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### మొబైల్ టెక్నీషియన్స్ ఆత్మీయ ఇఫ్తార్ విందు

### జే ఐ హెచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరైన రఫిక్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం రాజమండ్రి మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ ఇఫ్తార్ విందు జరిగింది. ముఖ్య అతిథిగా జె.ఐ.హెచ్.ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎండి రఫిక్ హాజరయ్యారు.కార్యక్రమంలో మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి హేమంత్,గౌరవ సలహాదారు ఆరీఫ్ పాల్గొన్నారు.రాజమండ్రి మొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖలీల్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లీం సోదరులకు ఎంతో పవిత్రమైనదని,పేదలకు దానధర్మాలు చేసి వారు కూడా పండుగ చేసుకోవాలనే సదుద్దేశంతో రంజాన్ ఉపవాసాలు చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.పేదల పెదవుల మీద చిరునవ్వు,వారి ముఖాల్లో వెలుగులు నింపాలని రంజాన్ మాసమంతా ఉపవాసదీక్షలో ఉండే ముస్లీం సోదరులు రంజాన్ ప్రార్థనలు చేస్తుంటారని పేర్కొన్నారు.

# ఆకస్మిక తనిఖీల లో భాగంగా రేగలకుంట పంచాయతీ తనికి చేసిన ఏం పి డీ ఓ వెంగమునిరెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు ఆకస్మిక తనిఖీల భాగంగా బ్రహ్మంగారి మఠం మండలం రేగలకుంట గ్రామపంచాయతీ నందు శానిటేషన్ , చెత్త సేకరణ మరియు డ్రైనేజీ కాలువల పూడికను తీసివేయుట పలు అభివృద్ధి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి టి.వెంగముని రెడ్డి, ఇన్చార్జి విస్తరణ అధికారి(ఈ ఓ పి ర్ డీ) సురేష్ బాబు పాల్గొన్నారు. సురేష్ బాబు మాట్లాడుతూ గ్రామాలల్లో చెత్త శేఖరణ బండి వచ్చినపుడు చెత్తను బండిలో వేయాలి అని, డ్రైనేజీ కాలువలు భూడి పోవటం వలన డ్రైనేజీ వాటర్ రోడ్డు మీదకు వస్తున్నాయి యని డ్రైనేజీ పూడిక తీయించి శానిటేషన్ చేయించామన్నారు. పనులను పరిశీలించి తగు సలహాలు సూచనలు తెలిపిన మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి.

# సిద్దయ్యగారి మఠం లో అభివృద్ధి పనులు

## పరిశీలించిన మండల టిడీపి అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండలంలో మైదుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ముదమాల పంచాయతీ నందు సిద్దయ్య గారి మఠంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ రోజున సిదయ్య స్వాములవారి ఆరాధన మహోత్సవాలు జరుగు సందర్భముగా గుడి అభివృద్ధి పనులు మరియు డివైడర్ పనులను పరిశీలించి నాణ్యమైన విధంగా త్వరగా పూర్తి చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలియచేసారు. వెరీ వెంట ఎల్లటూరి సాంబ శివారెడ్డి, సుధాకర్ మరియు టిడిపి నాయకులు విరితో పాటు సిదయ్య గారి మఠం గ్రామస్తులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సాంప్రదాయ కుల వృత్తులకు పనిముట్లు పంపిణీ ఎంపిక

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని వెనుకబడిన తరగతులకు చెందిన సాంప్రదాయ కుల వృత్తుల వారికి నేటి సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ పథకం కింద పనిముట్లను అందజేసేందుకు నేడు మధ్యాహ్నం మూడు గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిక చేస్తున్నట్లుఎంపీడీవో ముకుంద రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా నాయి బ్రాహ్మణ, హెయిర్ డ్రెస్సింగ్, మ్యూజికల్స్, బాస్కెట్లు, బ్లాక్ స్మిత్, కార్పెంటర్, చేపలు పట్టు వారు, జనరల్ పవర్ టూల్స్, స్వర్ణకారులు, కుమ్మరి, పాల వ్యాపారులు, రజకులు/లాండ్రీ, శిల్పులు, టైలరింగ్, చేనేత, వడ్రంగి, రాతిచెక్కడం వంటి సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన వ్యక్తులకు స్థిరమైన ఆదాయాన్ని మెరుగుపరచుటకు పనిముట్లను అందించడం జరుగుతుందన్నారు. కావున సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు మీతోపాటు పై తెలిపిన కుల వృత్తుల వారిని ఈ సమావేశమునకు తప్పక హాజరుపరచ కావాలని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలపై పక్షపాతం చూపరాదు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలపై పక్షపాతం చూపరాదని మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ తెలిపారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తప్పుడు నివేదికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ మిశ్రా 2011 జనాభా లెక్కల ప్రకారం నివేదిక తయారుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించడం చాలా దుర్మార్గ చర్య అన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా క్షుణ్ణంగా పరిశీలన చేయాలని, మాలలపై పక్షపాతం చూపకూడదని కోరారు. 2025 జనాభా లెక్కల ప్రకారం ఏసీ మాలలు ఎంతమంది ఉన్నారు, ఎస్సీ మాదిగ సోదరులు ఎంతమంది ఉన్నారు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది దాన్ని బట్టి చూస్తే పర్సంటేజ్ అనేది ఎవరికి ఎక్కువ ఎవరికి తక్కువ అనేది నిర్ధారణ జరుగుతుందని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సాత్రి లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడెం చెరువు సంపత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల పరిరక్షణ పందిటి మోహన్, కడప జిల్లా అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ మేకల వెంకటన్న, శ్రీపతి భాస్కర్, దళిత సైన్యం మూటకట్ల ఆశీర్వాదం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జె పవన్, సాత్రి శేఖర్, రాబర్ట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అండమాన్ ఉగాది పురస్కారాలకు యాంకర్ రూపకు ఆహ్వానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు అండమాన్ దీవులలో జబర్దస్త్ ఢీ హంగామా పేరిట తారా ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించనున్న ఉగాది పురస్కారాలు ౨2025కు తనకు ఆహ్వానం అందినట్లు ప్రొద్దుటూరు కు చెందిన యాంకర్ రూప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తారా ఆర్ట్స్ అకాడమీ మరియు అండమాన్ తెలుగు అసోసియేషన్ వారు నిర్వహించనున్న ఈ వేడుకలలో జబర్దస్త్ సునామీ సుధాకర్, వినోదిని, నవీన్, ఈటీవీ ఢీ జానూతో పాటు తనను ఆహ్వానించారని వివరించారు. ఈ అవకాశం అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా పేరు లో "కడప"అనే పదాన్ని పునరుద్ధరించడం ఆనందకరం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మన జిల్లా పేరు లో "కడప" అనే పదాన్ని పునరుద్ధరించి, జిల్లా పేరును "వైఎస్సార్ కడప" జిల్లా గా మార్పు చెయ్యాలని నిర్ణయం తీసుకోవటం ఆనందకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీల ప్రత్యేక హెూదా సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2022 వ సంవత్సరం నుంచి జిల్లా పేరు లో కడప ని పునరుద్ధరణ చెయ్యాలని వివిధ కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని, కడప అంటే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి తొలి గడప అని మనందరికి తెలుసని, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కడప ని జిల్లా పేరు లో పునరుద్ధరణ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర ప్రభుత్వానికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, కడప పేరు కు ఉన్న విశిష్టత ను, చారిత్రక నేపథ్యం ని సంరక్షించాలని కోరారు.

# 20న గుండె సంబంధిత వైద్యులు రాక

ప్రజాభూమి, వేంపల్లె



ఈనెల 20వ తేదీ గురువారం ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మరిన్ని సమాచారం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# కుట్టు మిషన్ శిక్షణ కొరకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలి - కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

కుట్టు మిషన్ శిక్షణ కొరకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024 ౼ 25 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పోరేషన్, కాపు కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన మహిళా లబ్దిదారులకు బి.సి. కార్పోరేషన్, కడప వారి ద్వారా కుట్టు మిషన్ శిక్షణ కొరకు దరఖాస్తు ఏపి ౼ ఓబిఎంఎంఎస్ ద్వారా వారి పేరును ఆన్లైన్ లో నమోదు చేసుకొనుటకు ఈనెల 22వరకు అవకాశం కల్పించబడినదని వివరించారు. ఎంపిక కాబడిన లబ్దిదారులకు శిక్షణ అనంతరం 75% పైగా హాజరు కలిగిన వారికి సర్టిఫికేట్ మరియు ఉచితముగా కుట్టు మిషన్ అందజేయబడునని తెలిపారు. నమోదు చేసుకునే వారు 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు, తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి వుండాలని, ఒక కుటుంబం యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులని, శిక్షణ కొరకు నమోదు చేసుకొనేటప్పుడు ఈ దిగువ తెలిపిన కాల వ్యవధిలో ఏదైనా ఒక సమయాన్ని లబ్ధిదారు ఎంపిక చేసికొన వచ్చునని వివరించారు. 45 రోజులు – అనగా రోజుకు 8 గంటల శిక్షణ, 60 రోజులు – అనగా రోజుకు 6 గంటల శిక్షణ, 90 రోజులు – అనగా రోజుకు 4 గంటల శిక్షణ వుంటుందని తెలిపారు. అర్హతలున్న వారు http://apobmms.apcfss.inవెబ్ సైట్ లో 22వ తేదీ లోగా సంబంధిత సచివాలయం నందు వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

# మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలి

## - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి

ప్రజాభూమి, వేంపల్లె




భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నుంచి యువత దూరంగా మెలుగాలని ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి అన్నారు. మంగళవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో సే నో టూ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి యువత అనేక ఒత్తిడిలకు గురవుతున్నారని, వీరిలో మానసిక స్థిరత్వాన్ని పెంపోదించేందుకు, మత్తు పదార్థాల వాడకాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణిలు డా.రత్నకుమారి, సుస్మీత లు మాట్లాడుతూ అడిక్షన్ కిల్స్-అవర్నేష్ హీల్స్ అంశంపై అవగాహన, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మత్తు పదార్థాలను పూర్తిగా నిరోధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యువతలో దీనిపై అవగాహన పెంచి, వీరి భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమన్నారు. అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కడప జిల్లా పై కేబినెట్ నిర్ణయం హర్షనీయం- జనసేన సీనియర్ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన వైఎస్సార్ జిల్లా ను నేడు తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం కేబినెట్ లో వైఎస్సార్ కు కడప ను చేర్చి కేబినెట్ లో నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కడప జిల్లా కు ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నయని అన్నారు. కడప కు గొప్ప చరిత్ర ఉందని చెప్పారు. కృపాచార్యుల పేరుతో పూర్వం కృపాన గరంగా ఉండేదని ఆ తర్వాత 1808 లో కడప గా రూపాంతరం చెందిందని చెప్పారు. అన్నమయ్య, భక్త కన్నప్ప, వీర బ్రహ్మేంద్ర స్వామి నడయాడిన నేల కడప జిల్లా అని చెప్పారు. అలాంటి గొప్ప చరిత్ర ఉన్న కడప జిల్లా ను గత ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా గా మార్చడం పై గతంలో నాటి ప్రతి పక్షమైన టిడిపితో సహా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా వ్యతిరేకించాయని చెప్పారు, అయినా ఎవరి మాటా ఖాతరు చేయకుండా పేరు మార్చారని, అయితే ఇప్పుడు తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ అనే పేరు కు కడప ను జోడించి, వైఎస్సార్ కడప జిల్లా తీర్మానం చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని చెప్పారు. అయినా ఈ పేరు అందరికీ ఆమోద యోగ్యమైందన్నారు. ఈ సందర్భంగా కేబినెట్ కు దాసరి రవిశంకర్ అభినందనలు తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



మానవత్వం చాటుకున్న పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు పోరుమామిళ్ల మండలం లోని బలిజకోట వీధిలో మంగళవారం రెండు ఆవులు అనారోగ్యంతో చనిపోయాయి. ఈ విషయం మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ద్రుష్టికి చేరగా అయన వెంటనే స్పందించి రెండు ఆవులకు సాంప్రదాయబద్ధంగా పసుపు కుంకుమ కోదండలతో దహన సంస్కరాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. అయన చేసిన ఈ గొప్ప పనికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా పేరును మార్చాలన్న నిర్ణయం హర్షణీయం- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. క్రీస్తు శకం 1808లో కడప జిల్లా ఏర్పడిందని, 1812 వరకు సిద్దవటం జిల్లా కేంద్రంగా ఉండేదన్నారు. అప్పటి నుంచి నేటి వరకు కడప జిల్లా కేంద్రంగా ఉందన్నారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమలకు తొలి గడప దేవుని కడప.. దీంతో కడప జిల్లా అని పేరు పెట్టబడిందని తులసిరెడ్డి తెలిపారు. దివంగత నేత డా.వైఎస్ఆర్ మరణానంతరం ఆయన జ్ఞాపకార్థం వైఎస్ఆర్ జిల్లాగా పేరు మార్చారని, అయితే వైఎస్ఆర్ కడప జిల్లాగా పేరు పెడితే సమంజసంగా ఉంటుందన్నారు. ప్రజాభీష్టం మేర జిల్లాకు వైఎస్ఆర్ కడప జిల్లా అని పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం సమంజసం, అభినందనీయం అన్నారు.



# ఆధునిక పరిజ్ఞానంతో కేసుల్లో పురోగతి సాధించాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఎర్రచందనం మరియు వణ్యప్రాణులు కేసుల నమోదు చేయడం లో కొత్తగా అమలులో వచ్చిన ఫారెస్ట్ చట్టాల గురించి పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ లోని అధికారులకు మంగళవారం రాజంపేట మరియు బద్వేల్ కోర్టు ఏపీపీ నిజాం జానీ, శ్రీమతి ఉమాదేవి, ఏవిధంగా కేసులు పెట్టాలి ఆధునిక పరిజ్ఞానంతో కేసుల పురోగతి సాధించాలి చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు మరియు సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడలకు పునర్ వైభవం

## ప్రజాప్రతినిధులకు క్రీడలు ఆటవిడుపు

## ప్రజాప్రతినిధుల ఆటలతో కోలాహలంగా ఇందిరా గాంధీ స్టేడియం

## చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర శాసనసభ స్పీకర్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు ఆటవిడుపు కల్పించాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రారంభించిందని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలను విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం మంత్రులు, ఉపసభాపతి కే. రఘురామ కృష్ణం రాజుతో కలసి ప్రారంభించిన అనంతరం రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు రోజూ బిజీగా ఫోన్ మాట్లాడుకుంటారని, కనీసం ఈ 3 రోజులైనా మొబైల్ ఫోన్ ను పక్కన పెట్టి క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు క్రీడలు కొత్త సంప్రదాయం కాదని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలోనే ఎమ్మెల్యేల క్రీడలకు శ్రీకారం చుట్టామన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కు క్రీడలన్నా, సాంస్కృతిక కార్యక్రమాలన్నా చాలా మక్కువన్నారు. గత ప్రభుత్వ కాలంలో ప్రజాప్రతినిధుల క్రీడలు మరుగున పడిపోయాయన్నారు. ప్రజాప్రతినిధుల క్రీడలతో కోలాహలంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం మారిందన్నారు. మూడు రోజులపాటు ప్రజాప్రతినిధులు విధిగా క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో క్రీడలకు పూర్వవైభవం చేకూరేలా అందరూ సహకరించాలన్నారు. అసెంబ్లీ మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించి, 2 గంటల తరువాత క్రీడల్లో పాల్గొంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణ రాజు మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల్లో కూడా ఎంతో మంది నేషనల్ ప్లేయర్స్ ఉన్నారన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో కృషి చేయాలన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సెషన్‌లోనే క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడా ప్రోత్సాహకాలు పెంచి క్రీడలకు అత్యధిక ప్రోత్సహాం అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో క్రీడాకారులకు మంచి అవకాశాలు వచ్చాయన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా క్రీడల నిర్వహణను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధుల క్రీడల నిర్వహణతో పాత సాంప్రదాయానికి నాంది పలకటం జరిగిందన్నారు. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, క్రీడల కమిటీ సహకారంతో పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలను శాప్ ఆధ్వర్యంలో చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

తొలుత మంత్రులు, ఛీఫ్ విప్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు లు క్రీడా జ్యోతిని వెలిగించి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించిన క్రీడల నిర్వహణ కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు..

మంగళవారం థగ్ ఆఫ్ వార్ పోటీలో పాల్గొని తాడు లాగిన మహిళా మంత్రులు.. మంత్రి సంధ్యారాణి వెర్సెస్ మంత్రి అనిత టీమ్.. థగ్ ఆఫ్ వార్ లో సంధ్యారాణి టీమ్ గెలిచింది. అదేవిధంగా థగ్ ఆఫ్ వార్ లో మహిళా ప్రజాప్రతినిధులు వెర్సెస్ పురుష ప్రజాప్రతినిధుల పోటీలో మహిళలే గెలిచారు.. అదేవిధంగా ప్రజాప్రతినిధుల్లో సీఎం, స్పీకర్ టీములుగా క్రికెట్‌లో పోటీపడ్డారు.. వాలీబాల్, షటిల్ తదితర పోటీలు కూడా నిర్వహించారు...

# కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ తో డాక్టర్ ఏలూరి భేటీ.



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంరాష్ట్రకార్మిక,కర్మాగార, బాయిలర్స్ & వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం అమరావతిలో మంత్రి సుభాష్కార్యా లయంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కార్మికులు విపరీతమైన కాలుష్యం కారణంగా క్యాన్సర్ భారిన పడుతున్నారని, కావున వారికి ప్రభుత్వం తగిన ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించాలని డాక్టర్ ఏలూరిమంత్రిదృష్టికితీసుకువచ్చారు.అలాగే ఆరోగ్య సమస్యల కారణంగా కార్మికుల కుటుంబాలు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నాయని, అందువల్ల వారికి భరోసా కలిగించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. అలాగే క్యాన్సర్ నిర్మూలనకుతీసుకోవలసినచర్యలపై కూడా మంత్రితో చర్చించారు. రాష్ట్రంలోఆరోగ్యవ్యవస్థబలోపేతం అవుతుందన్న నమ్మకం తనకు ఉందని అన్నారు. క్యాన్సర్ మహమ్మారిపై కూడా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులందరికీ వైద్య, భీమా కల్పిస్తే వారి కుటుంబాలకు ఎంతో భద్రత కలుగుతుందని మంత్రితో అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి ప్రస్తావించిన అంశాలపై మంత్రి శుభాష్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమం గురించి ఆలోచిస్తుందని, ముఖ్యంగా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా ప్రణాళికలురచిస్తున్నట్టు తెలిపారు.తాను సూచించిన పలు సమస్యలపై స్పందించిన మంత్రి సుభాస్ కు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## పొలంపిలుస్తుంది కార్యక్రమం

### మిరప పంటను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు




ప్రజభూమి మార్కాపురం

మార్కాపురం.మండలంలోని జమ్మనపల్లి, కోలభీమునిపాడు గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు.జమ్మనపల్లి, కోలభీమునిపాడు గ్రామాల రైతుసేవాకేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మే నెల యందు రైతులు తమ పొలాల యందు లోతు దుక్కులు చేసుకోవాలని, భూమి సారవంతమవ్వాలంటే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము, పిల్లిపేసర వంటి పైర్లు వేసుకోవాలని తెలిపారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు కూడా ప్రభుత్వం సబ్సీడీపై ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మనపల్లి, కోలభీమునిపాడు రైతుసేవా కేంద్రం సిబ్బంది సంధ్యా, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

### హాస్టల్ వార్డెన్ పై సబ్ కలెక్టర్ మండిపాటు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.పదో తరగతి విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేయడానికి వెళ్లిన సబ్ కలెక్టర్ ఎస్వీ త్రివినాగ్ కు సమస్యలు ఎదురైన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మార్కాపురం ఎస్సీ బాలికల హాస్టల్ లో పరిసరాలు, రూములను చూసి సబ్ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సరైన సౌకర్యాలు లేవని ఈ విధంగా ఉంటే మీరేమి చేస్తున్నారని హాస్టల్ వార్డెన్ పై మండిపడ్డారు. కుళ్లిన అరటి పండ్లు, గుడ్లను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రేషన్ కార్డుదారులు ఈకేవైసి చేయించుకోవాలి

ప్రజాభూమి, వేంపల్లె

రేషన్ కార్డు దారులు అందరూ ఆయా డీలర్లు వద్ద ఈకేవైసి చేయించుకోవాలని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీలర్లుతో సమావేశం ఆయ్యారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈకేవైసిని డీలర్లు పూర్తి చేయాలని కోరారు. గతంలో ఈకేవైసిని కొంత మంది మాత్రమే చేసుకున్నారని తెలిపారు. రేషన్ కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులు అందరూ ఈకేవైసిని చేయించుకోవాల్సి ఉందని కాబట్టి ఈకేవైసిని చేయించుకొని వారందరూ ఆయా రేషన్ షాపుల వద్దకు వెళ్లి చేయించుకోవాలని కోరారు. ఈకేవైసి చేయించుకొని వారి జాబితా డీలర్లు వద్ద ఉందని చెప్పారు. గతంలో రేషన్ బియ్యం తీసుకొని వస్తున్న డీలర్లు వద్దకే వెళ్లాలని చెప్పారు. ఈకేవైసి చేయించుకోక పోతే ప్రభుత్వం అమలు చేసే పథకాలకు అర్హత ఉండదని చెప్పారు. రేషన్ బియ్యంకు వచ్చినపుడు కార్డు దారులకు ఈకేవైసి పై ప్రజలకు తెలియ జేయాల్సిన బాధ్యత డీలర్లుదే అన్నారు. సకాలంలో ఈకేవైసిని పూర్తి చేయాలని తహసిల్దారు ఆదేశించారు.

# మోహన్ బాబు యూనివర్సిటీలో విష్ణుమంచు 11వఆర్ట్ ఫౌండేషన్ ప్రారంభం..!

ప్రజాభూమి,చంద్రగిరి:





ఏ.రంగంపేటపరిధిలోనిమోహన్ బాబుయూనివర్సిటీలో మంగళవారం సెంట్రల్ లైబ్రరీ లో విష్ణు మంచు ఆర్ట్ ఫౌండేషన్ 11వ వార్షికోత్సవం సందర్భంగా దేశంలోపేరున్నచిత్రకారులచే బొమ్మలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంబియు ప్రోఛాన్సలర్ మంచువిష్ణు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముంబై,చెన్నై, బరోడా ,ఢిల్లీ, కలకత్తా, గుజరాత్, బెంగుళూర్, గోవా, ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన చిత్రకారులుపాల్గొన్నారు.గత పది సం"లుగా దేశంలోని పేరెన్నిక గన్న చిత్రకారులందరూ విష్ణు మంచు ఆర్ట్ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొనిఅద్భుతమైనచిత్రాలు గీసితమచిత్రకళా నైపుణ్యాన్నిప్రదర్శించారు.ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ ఈ చిత్రాలు అమూల్యమనిఈ చిత్రకళనుప్రపంచానికి తెలియజేయడమేనా ఉద్దేశమని, భారతీయులలో అద్భుత నైపుణ్యం కలిగిన చిత్రకారులు ప్రపంచంలో ఎవరికి తీసుకుని వచ్చిన చిత్రకారులనుఅభినందించారు.ఈ కార్యక్రమంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా" మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, ప్రొ.వోస్ట్ డా"నాగరాజు రామరావ్,వైస్ ఛాన్సలర్ ప్రొ.కరుణాకరన్ రిజిస్ట్రార్ డా"కే.సారథి,డి ఎఫ్ ఎ రవి శేఖర్ తో పాటువివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిత్రకారులు ఆంధ్రప్రదేశ్ చెందిన మాధవి ఆనందరావు, ముంబాయికి చెందిన గురు చరణ్ సింగ్,రవి మందాలి,స్మిత మందాలి, సుజాత, విజయ్,హైదరాబాదుకు చెందిన ఎల్ ఎన్ వి శ్రీనివాస్,సుందర్ ,కరుణ, హారతి, గాయత్రి, లక్ష్మీ కిరణ్,వెంకన్న,బాల బకట రాజు, అహ్మదాబాద్ కు చెందిన మన్సూర్, ఢిల్లీకి చెందిన శ్రీకర్ దాస్, వికాస్ కుమార్,నూపర్ కుండ్ గుండ్ కలకత్తా కు చెందిన సుఖాంత్ దాస్,గోవాకు చెందిన చసిన్ సాగర్,చెన్నైకి చెందినమనోహర్,ఎస్. కుమార్,తో పాటురమేష్మరియు డీన్లు,ప్రొఫెసర్ లు,విద్యార్థులుపాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాభూమి మార్కాపురం



నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత:- సబ్కా మాలిక్ ఏక్ హై అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో మానవసేవే మాధవ సేవగా భావించి నిరుపేద పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మనం ఖర్చు పెట్టే ప్రతి రూపాయి పేదవాడి చెంతకు చేరాలనే ఆశయంలో భాగంగా ప్రతిరోజు నిత్యం చేసే సేవా కార్యక్రమంలో భాగంగా నేడు మార్కాపురం పట్టణానికి చెందిన షేక్ సైదాబీ ఇమామ్ కు ఒక కుమార్తె సంతానం కుమార్తె వివాహం అయిన తర్వాత దురదృష్టవశాత్తు సైదాబీ కిందపడి నడుము దగ్గర కాలు విరగడంతో మంచానికే పరిమితమై వారి భర్త ఏ పని చేసుకోలేక భార్యను చూసుకుంటూ ఇంటి దగ్గరే ఉంటూ వచ్చే పింఛన్ మీద ఆధారపడి అద్దె కట్టుకుంటూ తినడానికి కూడా చాలా ఇబ్బందికరంగా మారడంతో వారి జీవన ఆర్థిక పరిస్థితి బ్రతుకు జట్కాబండిగా మారడంతో సహాయం చేసే వారు లేక సతమతమవుతున్న తరుణంలో సహాయం చేయమని కోరగా వెంటనే స్పందించి రంజాన్ మాసం సందర్భంగా షేక్ మహమ్మద్ రసూల్ వారి ధర్మపత్ని నసీమా గార్ల ఆర్థిక సహకారంతో సైదాబీకి స్కానింగ్ మరియు మందుల ఖర్చు నిమిత్తం 3000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన మహమ్మద్ రసూల్ నసీమా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్ఎవరైనా దాతలు ఇటువంటి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించవలసిందిగా హోంగార్డ్ చెన్నుపల్లి కాశయ్య తెలియజేసినారు ఇటువంటి నిరుపేద పేద ప్రజల కోసం 24/7 తన వంతు సహాయం చేస్తూ చేపిస్తూ సిద్ధంగా ఉంటానని తెలియజేస్తూ ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో మహమ్మద్ రసూల్ నసీమా మరియు హోంగార్డ్ చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు

# కిడ్నాపర్ల ఆట కట్టించిన శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు

**-రూ 11, లక్షల నగదు ఇచ్చినా మరో రూ.5 కోట్లు డిమాండ్**

**-జిల్లా నేతృత్వంలో పోలీస్ ఆపరేషన్**

**-చాకచక్యంగా కాపాడిన సత్యసాయి జిల్లా పోలీసులు**

**-ఏడుగురు అరెస్టు-నాటు తుపాకులు స్వాధీనం**

-వివరాలు వెల్లడించిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న





పుట్టపర్తి, ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

అత్యాశతో కిడ్నాప్ కు పాల్పడి చివరకు పోలీసులకు చిక్కిన సంఘటన శ్రీ సత్యసాయి జిల్లాలో చోటుచేసుకుంది. పోలీస్ అధికారులు చాకచక్యంగా వ్యవహరించి కిడ్నాపర్ల చేతుల్లో ఉన్న బాధితులను సురక్షితంగా విడిపించడం ఆద్యంతం సినిమాను తలపించింది. ఇందుకు సంబంధించి శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న, పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసి మంగళవారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం బీటీ పల్లి గ్రామానికి చెందిన ఆర్.మను ఏ మనోహర్ అనే వ్యక్తి కర్ణాటక మధుగిరి తాలూక పుట్టేనహల్లి లో అదృష్ట భైరవి అనే దేవాలయం కడుతూ అక్కడే నివాసం ఉన్నారు. తరచూ అతని స్వంత గ్రామానికి వచ్చి పోయేవాడు. ఇదే క్రమంలో నిందితులు కర్ణాటక తుంకూరు జిల్లాకు చెందిన సిద్ధ గంగప్ప , కర్ణాటక కొడుగు జిల్లాకు చెందిన రాజేష్, చిక్కబళాపురం కు చెందిన కుంబర ఎన్.ప్రకాష్, తుంకూరు కు చెందిన దక్షిణ మూర్తి, లక్ష్మన్న, కర్ణాటక మంచేపల్లికి చెందిన రఘు, బెంగళూరుకు చెందిన అనిల్ కుమార్ చెడు వ్యసనాలకు అలవాటుపడి సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గుప్త నిధులు తీయడం ద్వారా డబ్బులు సులభముగా సంపాదించవచ్చని మధుగిరి తాలూకా, పుట్టేనహల్లి గ్రామం నందు అదృష్ట భైరవి దేవాలయం నిర్మిస్తున్న ఆర్. మను ఏ మనోహర్ కు ఎక్కువ మహిమలు ఉన్నాయని, అతను గుప్త నిధులు తీయగలడని తెలుసుకొని గత 4 నెలల క్రితం పై తెలిపిన నిందితులు పుట్టేనహల్లి అదృష్ట భైరవి దేవాలయ వద్దకు వెళ్లి మను ఏ మనోహర్ ను కలిసి మాకు తెలిసిన వారి పొలం నందు గుప్త నిధులు ఉన్నాయని, వాటిని బయటకు తీసి విక్రయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పగా అందుకు మను ఏ మనోహర్ తిరస్కరించారు. దీంతో నిందితులు మనోహర్ కు వారి పై నమ్మకం కలిగేలా అదృష్ట భైరవి దేవాలయం వద్ద పూజలు, సేవలు చేసుకొని ఉంటామని నమ్మబలికారు. మనోహర్ చిన్న వయసులోనే అదృష్ట భైరవి దేవాలయం నిర్మిస్తూ ఖరీదైన కారు, ఆస్తులు, అధిక మొత్తంలో డబ్బులు సంపాదించారని ఉద్దేశ్యంతో అతన్ని కిడ్నాప్ చేసి అతని వద్ద నుండి ఎక్కువ డబ్బులు సులభంగా సంపాదించవచ్చని పథకం ప్రకారం ప్రణాళికా రచించుకొని %=%.మను ఏ మనోహర్ ను ఈ0నెల 6వ తేదీన మనోహర్ స్వగ్రామ%శీ% మడకశిర మండలం బీటీ పల్లికి వెళ్ళగా ఆయా నిందితులుఅక్కడికి వెళ్ళి %=%.మను ఏ మనోహర్ ను అతనితో పాటు అతని డ్రైవరు మను ను, మనోహర్ అన్న రాకేశ్ ను ముద్దాయి -2(రాజేష్) యొక్క కారు 02 కేఏ.02 ఎంటీ5172 లో వారిని కిడ్నాప్ చేసి అక్కడి నుండి బయలుదేరి మధుగిరి లో ఉన్న మనోహర్ కార్యాలయంలోకి వెళ్లారు. అక్కడ మనోహర్ ను డబ్బుల కోసం డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. అయితే ఇందుకు మనోహర్ అంగీకరించకపోవడంతో నిందితుడు రాజేష్ తనతో ఉన్న తుపాకి తో కాల్పులు జరిపారు. అక్కడనుండి కిడ్నాప్ చేసుకున్న వ్యక్తులను బలవంతంగా కర్ణాటక రాష్ట్రం కొడుగు జిల్లా కు వారిని తీసుకొని వెళ్ళి అక్కడ పశ్చిమ కనుమల్లోని కొండలలో ముద్దాయి రాజేష్ గెస్ట్ హౌస్ లో నిర్బంధించి కర్రలు, ఐరన్ రాడ్లతో విచక్షణారహితంగా కొట్టారు. దీనికి తోడు తుపాకులతో డబ్బుల కోసం మనోహర్ ను బెదిరించారు. దీంతో మనోహర్ తన సహాయకుడు రవి సహాయంతో బంగారం విక్రయించి రూ. 11 లక్షల ముద్దాయిలకు ఇచ్చారు

ఆ తరువాత రవి మనోహర్ కు చెందిన కారు తీసుకొని అక్కడికి వెళ్ళగా ముద్దాయిలు రవిని, కారు ను కూడా వారితో పాటు బంధించినారు. అనంతరం ఈ నెల 13వ తేదీన మనోహర్ ఇచ్చిన డబ్బులు ఏమాత్రం సరిపోవని, మరో మరో రూ. 5 కోట్లు డబ్బులు ఇవ్వాలని వారు ఒత్తిడి చేసి బెదిరించారు. మనోహర్ ని తన ఆస్తిని అమ్మి అడిగిన మొత్తం డబ్బులు 4 రోజుల లోపల తీసుకొని రావాలని, లేనిపక్షంలో మనోహర్ అన్న, ఇతరులను చంపేస్తామని బెదిరించి మనోహర్ ని పంపారు. దీంతో మనోహర్ ఈనెల 14వ తేదీన గ్రామానికి వచ్చి జరిగిన విషయం తల్లిదండ్రులకు చెప్పి అక్కడి నుండి గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గుడిబండ పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్పీ తనదైన శైలిలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఎస్పీ పర్యవేక్షణలో పెనుకొండ వెంకటేశ్వర్లు, మడకశిర సీఐ రాజ్ కుమార్, గడిబండ ఎస్సై రాజాకుళ్లాయప్ప, రొళ్ళ ఎస్సై వీరంజనేయులు, ఆర్ ఎస్ ఐ వీరన్న, ఇతర పోలీస్, టెక్నికల్ సిబ్బంది తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిందితులు తమ వద్ద ఉన్న బందీలతో సహా మడకశిరకు వస్తే నగదు అందజేసే విధంగా ముందస్తు ప్రణాళిక ప్రకారం కిడ్నాపర్లకు ఫోన్ చేయించారు. ఇందులో భాగంగా సోమవారం కిడ్నాపర్లు కొడికొండ-శిరా జాతీయ రహదారిపై రాగ కిడ్నాపర్ల చేతిలో ఉన్న బందీలకు ఎలాంటి ప్రాణాపాయం లేకుండా ఏడుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ. 1,50,000/- నగదు,3 తుపాకులు, 7 తూటాలు, 2 వాహనాలను, 1 కత్తి, 7 సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకున్నారు. కేసును ఛేదించడం లో దైర్య సాహసాలు ప్రదర్శించిన పెనుకొండ డి.ఎస్.పి. వెంకటేశ్వర్లు, మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్సైలు రాజా కుల్లాయప్ప , వీరంజనేయులు, వీరన్న తదితర సిబ్బందిని ఎస్పీ వి. రత్న అభినందించారు. ఆయా అధికారులు పోలీసులకు ప్రశంసా పత్రాలు, నగదు పారితోషికాన్ని అందజేశారు

# దిశ పేరు మార్చేసి శక్తి యాప్ తెచ్చి ఏంసాధించారు?

## దిశ పనిచేసినా, మీరు పెట్టిన యాప్ పనిచేసిందా ?

## జగన్మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత టిడిపికి లేదు

## వైఎస్ఆర్సిపి సిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



కూటమి ప్రభుత్వం రాష్ట్ర మహిళలకు రక్షణ భరోసా కల్పిస్తూ, జగనన్న తీసుకొచ్చిన దిశ యాప్ పేరు మార్చేసి శక్తి యాప్ తెచ్చిన కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏమాత్రం గౌరవం లేదని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళ విభాగ అధ్యక్షురాలు మార్తి లక్ష్మి విమర్శించారు. దిశ యాప్ ద్వారా ఒక కాల్ చేస్తే పరుగెత్తుకొచ్చి, రక్షణ ఇస్తారనే నమ్మకం ఉండేదని ఆమె పేర్కొన్నారు. స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ దిశ యాప్ వలన జగనన్నకు మంచి పేరు వస్తోందన్న ఉద్దేశ్యంతో పేరు మార్చేసి శక్తి యాప్ అంటున్నారని విమర్శించారు. దిశ యాప్ పెట్టి మొబైల్ ఫోన్ చేతితో ఊపేస్తే మహిళలకు రక్షణ వచ్చేసినట్టా అని హోమ్ మంత్రి అనిత వ్యాఖ్యానించడం శోచనీయమని మార్తి లక్ష్మి విమర్శించారు. మరి పేరు మార్చి శక్తి యాప్ గా పెట్టినపుడు చంద్రబాబు కూడా మొబైల్ ఫోన్ అటూ ఇటూ ఊపారు కదామరి వెంటనే మహిళలకు రక్షణ వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు. తిరుపతిలో ముగ్గురు అమ్మాయిలను కిడ్నాప్ జరిగితే మీ యాప్ ఎక్కడికి వెళ్లిందని మార్తి లక్ష్మినిలదీశారు. అంతకుముందు పిఠాపురంలో ఓ మహిళపై అత్యాచారం జరిగితే మీ యాప్ ఏమైందని, నిద్రపోయిందా అని ఆమె ప్రశ్నించారు. అలాగే హోమ్ మంత్రి నియోజకవర్గంలోనే ఓ మహిళను కిడ్నాప్ చేసి తీసుకుపోయిన ఘటన ఇప్పటికీ ఏమైందో కూడా తెలీలేదన్నారు. దిశ యాప్ పేరు మార్చి శక్తి యాప్ పెట్టేముందు కనీసం మహిళల రక్షణ గురించి ఆలోచించారా అని ఆమె నిలదీశారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శించడానికి టీడీపీ వాళ్ళు సరిపోరన్నారు. జగన్ పెట్టిన దిశ యాప్ మహిళలకు గుండె దిర్యంగా ఉండేదని మార్తి లక్ష్మి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతోందని, ఈ కాలంలో ఇది చేసాం అని చెప్పుకోడానికి ఏముందని ఆమె ప్రశ్నించారు. యాప్ పెట్టేసి నిద్రపోయారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికీ దిశ యాప్ వలన రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన ప్రతిపనీ చేసారని, హామీలు అన్నీ నెరవేర్చారని మార్తి లక్ష్మి పేర్కొన్నారు. మరి అధికారం కోసం ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీ అయినా నెరవేర్చిందా అని ఆమె నిలదీశారు. కూటమిలో ఉన్నవాళ్లు మీలో మీరు కొట్టుకోడానికే సమయం సరిపోతుందని ఆమె ఆరోపించారు. ఇక ప్రజలకు ఏమిచేస్తారని ఆమె ప్రశ్నించారు. మహిళలంటే టీడీపీ వాళ్లకు ఏమాత్రం గౌరవం లేదని, నాకు కొడుకు ఉన్నాడు, నీకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు అంటూ చివరకు పసిపిల్లలనుద్దేశించి కూడా సిటీ ఎమ్మెల్యే కామెంట్లు చేయడం దారుణమని, పైగా మేము పరిధి దాటితే అని కూడా మాట్లాడ్డం వింతగా ఉందని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసారు. పరిధి దాటగలమని మేమూ అనగలమని, అయితే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి నేర్పిన విధానంలో గౌరవంగా వెళ్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధ్యలో మజ్జి నూకరత్నం,వి. కృష్ణవేణి, మార్గాని సుశీల, అనురాధ, సత్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677